నవ తరంగాలు

నిజం కోసం నిరంతర యుద్ధం

WWW.NAVATARANGALU.COM

దిన పత్రిక

గురువారం 13 -8-2021 హైదరాబాద్ వరంగల్ నల్గొండ సం పుటి : 1 సంచిక : 19 పేజీలు : 8 వెల : 5

పంచాన్ని ఉలిక్కిపడేలా చేసిన వార్త. మరోసారి అందరినీ అప్రమత్తం చేసిన విషయం. మనం చేస్తున్న తప్పులనూ, ఇప్పటికైనా చేయాల్సిన మన కర్తవ్యాన్నీ గుర్తు చేసిన సుదీర్ఘమైన శాస్త్ర నివేదిక. 'వాతావరణ మార్పులపై ఏర్పాటైన అంతర్ ప్రభుత్వ సభ్యమండలి' (ఐపీసీసీ) విడుదల చేసిన 6వ అంచనా నివేదిక (ఎఆర్)ను అభివర్ణించాలంటే ఇలాంటి మాటలెన్నో. '

బండి మొగిలి
నవ తరంగాలు ఎడిటర్

టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్

నవ తరంగాలు , హుజూరాబాద్

ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన ఉద్యమ నిప్పుకణం అతడు..తెలంగాణ కోసం పోరాటంలో ముండ్లకంచెలను, బాష్పవాయు గోళాలను, పోలీసు కేసులను ఎదుర్కొన్న యువకిశోరం అతడు..యూనివర్సిటీ కంచెల్నిదాటి.. 650 కిలోమీటర్లు కాలినకడకన పాదయాత్ర చేసి.. ఊరూరుకు ఉద్యమ చైతన్యాన్ని మోసుకెళ్లిన విద్యార్థి నేత అతడు..ఎత్తినజెండాదించనివ్యక్తిత్వం కట్టుబడి.. గులాబీ జెండాను గుండెకు హత్తుకున్న గెల్లు శ్రీనివాస్.. విద్యార్థి పోరాటాలను తన నాయకత్వంలో పదునెక్కించాడు.వణికిపోయేవారంటే.. ఆకార్యాచరణశక్తికికారణమైనవారిలో గెల్లు శ్రీనివాస్ ఒకరు.రాజకీయ నేపథ్యమున్న కుటుం బంలో పుట్టి పెరిగిన శ్రీనివాస్‌కు స్వతహాగా నాయకత్వలక్షణాలుపుష్కలం.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఆయన మరింత రాటుదేలాడు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన కేసీఆర్.. రాష్ట్ర ఆవిర్భావంతర్వాతకూడాఅనేకమంది ఉస్మానియా విద్యార్థి వీరులను రాజకీ య యవనికపైకి తీసుకొచ్చారు. ఎందరోసామాన్యులనునాయకులుగా మార్చారు.

హుజురాబాద్ ఉపఎ న్నికల్లో టీఆ ర్ఎస్ పార్టీ ఎవరిని తన అభ్యర్థిగా ప్రకటిస్తుందోనని అన్ని వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తూ వచ్చాయి. విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేరు ముఖ్యమంత్రి కేసీఆర్ రారు చేయడంతో ఉద్యమ అభిమానుల్లోఆనందానికిఅవధుల్లేవు.

వృద్ధాప్య పింఛన్ల అర్హత వయసును 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయానికి సంబంధించి ఇంతవరకు విధివిధానాలే ఖరారు కాలేదు. కానీ, హుజూరాబాద్‌లో కొత్త అర్హత వయసుతో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మహిళా సంఘాలకు ఇప్పిస్తున్న బ్యాంకు లింకేజీ రుణాలపై చెల్లించాల్సిన వడ్డీ బకాయిలను ప్రభుత్వం మూడేళ్లుగా విడుదల చేయడంలేదు. హుజూరాబాద్ నియోజకవర్గంలో మాత్రం అన్ని మండలాల్లోని మహిళా సంఘాలకు ఈ బకాయిలను విడుదల చేసింది.

పింఛన్ల అర్హత వయసు 57 ఏళ్ల నిబంధన వర్తింపు

దరఖాస్తు చేసుకోవాలంటూ అధికారుల ప్రచారం!

మహిళా సంఘాల రుణాలకు వడ్డీ బకాయిలు

అంతటా బంద్..
వారికే బంధు!

నవ తరంగాలు , హుజూరాబాద్

రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులస్వీకరణపైజూన్9నుంచి ప్రభుత్వం నిషేధం విధించింది. కానీ, హుజూరాబాద్ నియోజకవర్గంలో మాత్రం దరఖాస్తులను స్వీకరి స్తున్నారు. ఇందుకోసం ఆ నియోజ కవర్గం పరిధిలోనిమీసేవకేంద్రాలకు ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డీ) శాఖ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా అందించింది. ఆసరా పింఛన్లకోసం రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మందికి పైగా చేసుకున్న దర ఖాస్తులు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. హుజూ రాబాద్ నియోజకవర్గం నుంచి వచ్చిన 2వేలకు పైగా దరఖా స్తులను మాత్రం వెం టనే ఆమోదిస్తూ పింఛన్లు మం జూరు చేశారు.ఇలా.. రాష్ట్రంలోని ఇతర అన్ని నియోజకవర్గాల్లోనూ పెండింగ్‌లో ఉన్న పథకాలు.. ఉప ఎన్నిక జరగనున్నహుజూరాబాద్‌లో మాత్రం చకచకా అమలవుతున్నాయి. నిఽధులువేగంగామంజూరవుతున్నాయి. ఈ నియోజకవర్గంపై వరాల వాన కురిపిస్తున్న సీఎం కేసీఆర్.. ప్రతిష్ఠా త్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని కూడా పైలట్ ప్రాజెక్టు పేరుతో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు.వాటికికొనసాగింపుగా.. పెండింగ్‌లో ఉన్న పలు పథకాల అమలును తిరిగి

వివరాలు 8లో

కరోనాను మించిన ముప్పు!

4

కొలువులకు రాచబాట..

6

ఆశగా ఆకాశంవైపు..

5

కత్తులు దొరకవా..
నాలుకలు కోయలేమా?

నవ తరంగాలు , హైదరాబాద్:

ప్రజాప్రతినిధులుగా ఉన్న టీఆర్ఎస్ నేతలునోటికొచ్చినట్లుమాట్లాడుతున్నారని గాంధీభవన్‌లో టీపీసీసీ ఫిషర్ మెన్ కాంగ్రెస్ వైర్మన్ మెట్టు సాయికు మార్‌తో కలసి ఆయన విలేక రులతో మాట్లాడారు. తాము లేవనెత్తిన సమస్యలపై దృష్టి పెట్టకుండా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఎదురుదాడికి దిగడం సరైంది కాదన్నారు. నాలుకలు కోస్తామని టీఆర్ఎస్ నేతలు అంటు న్నారని, మాకు కత్తులు దొరకవా.. మేం నాలుకలు కోయలేమా? అని శ్రవణ్ ప్రశ్నించారు.

దళితబంధుచైర్మన్‌గా..
మోత్కుపల్లి..!

నవ తరంగాలు , హైదరాబాద్:

హుజూరాబాద్ ఉప ఎన్నికలో విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్న సీఎం కె. చంద్రశేఖర్‌రావు రోజుకో వ్యూహాన్ని తెరమీదకు తెస్తున్నారు. దళితబంధు పథకం, ఇతర పార్టీల నుంచి చేరికలు, అభ్యర్థి ఖరారుపై కసరత్తు పూర్తిచేసిన కేసీఆర్.. రాజకీయ నిర్ణయాల్లో మరింత వేగం పెంచాలనినిర్ణయించారు.రాష్ట్రంలోఇటీవల దూకుడు పెంచిన జాతీయ పార్టీలకు కళ్లెం వేయడం, తెరమీదకు కొత్తగా వస్తున్న రాజకీయ శక్తులకు చెక్ పెట్టడం లక్ష్యంగా సరికొత్త అస్త్రాలపై దృష్టిపెట్టారు. ఇందులో భాగంగా 'దళితబంధు' పథకానికి వీలైనంత త్వరగా చట్టబద్ధత కల్పించి, దానికి

వివరాలు 8లో

బడి గంట మోగింది

విద్యాసంస్థల రీ ఓ పెనింగ్.. కరోనా కేసులు

తగ్గుముఖం పట్టాయ్ థర్డ్ వేవ్ ఇప్పట్లో వచ్చే పరిస్థితి కూడా లేదు

కరోనా జాగ్రత్తలు పాటిస్తూవిద్యాసంస్థలు తెరుచుకోవచ్చు

నవ తరంగాలు , హైదరాబాద్:

విద్యా సంస్థలన్నీ తెరిచేందుకు, ప్రత్యక్ష బోధన నిర్వహించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ పచ్చజెండా ఊపింది. కరోనా కేసులు తగ్గుముఖం పట్టినందున నిరభ్యంతరంగా పాఠశాలలు, కాలేజీలు తెరుచుకోవచ్చని విద్యాశాఖకు సూచించింది. థర్డ్ వేవ్ ఇప్పట్లో వచ్చే పరిస్థితి కూడా లేదని స్పష్టం చేసింది. కరోనా జాగ్రత్తలు పాటిస్తూ విద్యా సంస్థలు తెరవాలని సూచించింది.

విద్యా సంస్థలు తెరిస్తే తప్పేముంది... సినిమా హాళ్లకు అనుమతి ఇచ్చినప్పుడు విద్యా సంస్థలను తెరిస్తే తప్పేముందని వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. రాజకీయ నేతల యాత్రలు, భారీ సభలు, సమావేశాలు కొనసాగుతున్నాయని, వాటికి లేని నిబంధనలు స్కూళ్లకు వర్తింపజేయాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. కాగా, ఏడాదిన్నరగా కాలేజీలకు వెళ్లకపోవడం వల్ల విద్యార్థుల్లో మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి. అంతేకాదు ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశానికి ప్రమోషన్ విధానం నష్టం చేకూర్చుతుంది. ఇది విద్యార్థుల భవితవ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని స్కూళ్లు, కాలేజీలు తెరవాలని సూచించినట్లు వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి.విద్యాశాఖ తర్జనభర్జనలు విద్యా వైద్య, ఆరోగ్యశాఖ స్పష్టత ఇచ్చిన నేపథ్యంలో ఈఅంశంపైవిద్యాశాఖవర్గాలు తర్జన భర్జనలు పడుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు ఈనెల 15 నుంచి ప్రత్యక్ష తరగతులు నిర్వహించాలని నిర్ణయించాయి.

వినాయక నిమజ్జనానికి అనుమతివ్వొద్దు: హైకోర్టు

హైదరాబాద్:కరోనా మూడో దశ ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో వినాయక చవితి ఉత్సవాలతోపాటు ఇతర పర్వది నాల సందర్భంగా జనం గుమిగూడ కుండా చర్యలు తీసుకోవా లనిహైకోర్టుసూచించింది.

కేసీఆర్ కుటుంబమే బాగుపడింది

8

ముహూర్తాలే ముహూర్తాలు!!

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెళ్లిళ్ల సందడి షురూ కానుంది. శ్రావణ మాసం ప్రారంభమవడంతో పాటు శుభకార్యాల నిర్వహణకు ప్రజలు సిద్ధమవుతున్నారు. కరోనా మహమ్మారి కార ణంగా సుమారు ఐదు నెలలుగా వివాహాది శుభకార్యాలు వాయిదా పడుతూ వచ్చాయి. ప్రస్తుతం కరోనా తగ్గుముఖం పట్టడం, శ్రావణమాసం కావడంతో శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అంతేకాకుండా ఏడాదిన్న రగా కరోనా వల్ల అన్నిరంగాలు ఇబ్బందులకు గురయ్యాయి. అనేక వివాహాది శుభకార్యాలు నిలిచిపోయాయి. కరోనా తగ్గుముఖం పట్టడంతో కల్యాణ మండపాలు కళ కళ లాడనున్నాయి.

- నవ తరంగాలు ,నల్లగొండ

నిజం కోసం నిరంతర యుద్ధం
నవ తరంగాలు
WWW.NAVATARANGALU.COM
దిన పత్రిక

బోయిన్‌పల్లి పోలీసులపై అఖిలప్రియ ఫిర్యాదు

నవ తరంగాలు ,హైదరాబాద్:

బోయిన్‌పల్లి పోలీసులు కిటికీ అద్దాలను పగులగొట్టి తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించారని, విలువైన ఆస్తి పత్రాలను తీసుకెళ్లారని మంగళవారం ఏపీ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నెల మొదటివారంలో బోయిన్‌పల్లి పోలీసులు తనఇంట్లోకిప్రవేశించినట్లుగాఫిర్యాదులో పేర్కొన్న ఆమె.. దాదాపు నెల రోజుల తర్వాత కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.

జీడిమెట్లలో దారుణం

నవ తరంగాలు ,జీడిమెట్ల:

వివాహితను ఆమె మాజీ ప్రియుడు దారుణంగా హత్య చేసిన ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది.సీఐకె.బాలరాజు చెప్పిన వివరాల ప్రకారం.. ఝార్ఖండ్ రాష్ట్రం ధన్‌బాద్‌కు చెందిన పూజ (21)కు అదే ప్రాంతంలోని రాజేంద్రన్ వర్మతో ఈ ఏడాది ఏప్రిల్‌లో వివాహమైంది. ఈ దంపతులు కొన్నిరోజుల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చారు. జీడిమెట్ల డివిజన్ వినాయకనగర్‌లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. పూజ నగరానికి వచ్చిన తర్వాత..గతంలో తాను ప్రేమించిన రాకేష్ అనే యువకుడితో ప్రతిరోజు ఫోన్‌లో మాట్లాడుతుండేది. ఆమె హైదరాబాద్‌లో ఉంటున్న విషయం తెలుసుకున్న రాకేష్ మరో యువకుడితో కలిసి ధన్‌బాద్ నుంచి మంగళవారం ఉదయం 11 గంటలకు జీడిమెట్లలోని పూజ ఉంటున్న ఇంటికి చేరుకున్నారు.

అమీర్‌పేట మెట్రో స్టేషన్‌లో బాంబ్ కలకలం

అమీర్‌పేట, అమీర్‌పేట మెట్రో స్టేషన్‌లో బాంబ్ కలకలం రేగింది. చెత్తడబ్బాలో సెల్‌ఫోన్ లభ్యం కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3.30 ప్రాంతంలో అమీర్‌పేట మెట్రో స్టేషన్ ఆదిత్యా ఎన్‌క్లేవ్ వైపు చెత్త డబ్బాలో గుర్తుతెలియని వస్తువును అక్కడి కాపలా సిబ్బంది గుర్తించారు. బాంబ్‌గా అనుమానించి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో మెట్రో ప్రయాణికులు, స్థానికులు, సిబ్బంది ఆందళనతో దూరంగా పరుగులు తీశారు. బాంబు స్క్వాడ్, ఎస్‌ఆర్‌నగర్ పోలీసులు అక్కడి వెళ్లి జాగిలంతో చెత్త డబ్బాలో సోదాలు చేయగా ఫోన్ లభించింది. పనిచేయని ఫోన్‌ను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు డబ్బాలోవేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

శివార్లలో భారీగా డిమాండ్

ఆరు నెలల్లో 1.26 లక్షలు కొత్త విద్యుత్ కనెక్షన్లు

నవ తరంగాలు , హైదరాబాద్ :

గ్రేటర్‌లో విద్యుత్ డిమాండ్‌తోపాటు కొత్త కనెక్షన్లు పెరుగుతున్నాయి.గతసంవత్సరం కొవిడ్ పరిస్థితుల నేపథ్యంలో కొత్త విద్యుత్ కనెక్షన్ల సంఖ్య కొంత తగ్గినా, ఇప్పుడు భారీగా పెరిగింది. ఆరు నెలలుగా శివారు ప్రాంతాలలో కొత్త నిర్మాణాలు భారీగా చేపడుతున్న నేపథ్యంలో కనెక్షన్ల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. గ్రేటర్ జోన్ పరిధిలోని తొమ్మిది సర్కిళ్ల పరిధిలో ఆరు నెలల్లో రికార్డుస్థాయిలో 1.26 లక్షల కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశారు. గత ఏడాది ఆరు నెలల్లో 95,938 కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరైతే, ఈ సంవత్సరం నాటి కంటే 30,892 ఎక్కువ కొత్త కనెక్షన్లు మంజూరు అయ్యాయి. అత్యధికంగా మేడ్చల్ సర్కిల్ పరిధిలో 23,337 కనెక్షను మంజూరయ్యాయి.

పెరుగుతున్న డిమాండ్

కొత్త కనెక్షన్ల సంఖ్య పెరగడంతో గ్రేటర్‌జోన్‌లో విద్యుత్ డిమాండ్ కూడా అదే స్థాయిలో పెరుగుతోంది.

గ్రేటర్ జోన్‌లో మొత్తం 52.67 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, సాధారణంగా రోజువారీ విద్యుత్ డిమాండ్ 55-60 మిలియన్ యూనిట్లుగా నమోదవుతుంది. విద్యుత్ కనెక్షన్లు పెరిగితే, మరో రెండు మూడేళ్లలో డిమాండ్ 100 మిలియ్లకు చేరుకుంటుందని ఎస్పీడీసీఎల్ అంచనా వేస్తోంది.నగర శివారు ప్రాంతాలు వేగంగా విస్తరిస్తున్నాయి. మేడ్చల్, రాజేంద్రనగర్, సరూర్‌నగర్,హబ్సిగూడ,సైబర్‌సిటీసర్కిల్ ప్రాంతాల్లో కొత్త గృహనిర్మాణాల సంఖ్య వేలలో ఉంటోంది. వందల సంఖ్యలో అపార్ట్‌మెంట్లు వెలుస్తున్నాయి. దీంతో విద్యుత్ కనెక్షన్లతోపాటు డిమాండూ పెరుగుతోంది. మేడ్చల్ సర్కిల్ పరిధిలో ఏడాదిన్నరగా 490 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయగా, అందులో 380 ప్రైవేట్ వారికే కేటాయించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మరోవైపు పెరుగుతున్న డిమాండ్‌కు సరిపడేలా విద్యుత్ శాఖ కొత్త లైన్లను అందుబాటులోకి తీసుకువస్తోంది.

15 శాతం పెరుగుదల

శివారు ప్రాంతాల్లో ఏటా 15 శాతం విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరుగుతోంది. ఈ ఏడాది కొవిడ్ ఎఫెక్ట్ అంతగా లేకపోవడంతో కనెక్షన్ల సంఖ్య పెరిగింది. సబ్‌స్టేషన్లపై అదనపు లోడ్ పడకుండా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుతున్నాం. విద్యుత్ డిమాండ్ ఏ స్థాయిలో పెరిగినా అంతరాయాలు తలెత్తకుండా నిరంతరం సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

పాలసీ క్లెమ్‌లు మార్చుకోండంటూ..

రూ 50 లక్షలు స్వాహా

నిందితుడిని అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ కాప్స్
ఉద్యోగాలంటూ మోసం కేసులో మరొకరు..
ఢిల్లీలో పట్టుకుని సిటీకి తరలించిన పోలీసులు

ఢిల్లీ కేంద్రంగా నగరానికి చెందిన ఇద్దరిని మోసం చేసిన సైబర్ నేరగాళ్లను సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఒకరిని ఇన్సూరెన్స్ ఫ్రాడ్‌లో, మరొకరిని జాబ్ ఫ్రాడ్‌లో పట్టుకున్నారు. ఇరువురినీ మంగళవారం సిటీకి తరలించిన అధికారులు కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం..ఢిల్లీకి చెందిన భానుప్రతాప్ సింగ్ వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో ఇన్సూరెన్స్ ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. ఇలా ఇతడి వద్దకు దేశ వ్యాప్తంగా ఉన్న పాలసీ హోల్డర్ల వివరాలు వచ్చి చేరేవి. వీటి ఆధారంగా 2019లో నగరానికి చెందిన ఓ మహిళకు ఫోన్ చేశారు. ఈమె 2012లో రెండు బ్యాంకుల నుంచి ఆరు పాలసీలు తీసుకుని ఏటా రెన్యువల్ చేస్తూ వచ్చారు.

బాధితురాలితో మాట్లాడిన భాను ప్రతాప్ మీ పాలసీలకు సంబంధించిన క్లెమ్‌లు ఇప్పటికీ కంపెనీల పేరుతో ఉన్నాయని, తప్పనిసరిగామీపేరుతోమార్చుకోవాలంటూ చెప్పాడు. దానికోసం ముందుగా కొంత మొత్తం చెల్లించాలంటూ అసలు కథ

మొదలెట్టాడు. దఫదఫాలుగా రూ.50 లక్షలు ఆమె నుంచి కాజేశాడు. ఎట్టకేలకు మోసపోయానని గుర్తించిన బాధితురాలు సిటీ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన ఇన్‌స్పెక్టర్ గంగాధర్ నేతృత్వంలోని బృందం భాను ప్రతాప్ ఆచూకీని ఢిల్లీలో కనిపెట్టింది. అక్కడకు వెళ్లి అతడిని అరెస్టు చేసి పీటీ వారెంట్‌పై సిటీకి తీసుకువచ్చింది. నిందితుడి నుంచి 20 తులాల బంగారం, రూ.3.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.



రేవంత్ సీఎం కాలేడు

హైదరాబాదు: అనుకుంటే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని జైలుకు పంపే అవకాశం.. టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉందని ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. సీఎం కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి చేసిన విమర్శలను ఎమ్మెల్యే ఖండించారు. భాస్కర్‌రావు మాట్లాడుతూ వ్యక్తిగత విమర్శలకు దిగొద్దని సూచించారు. రేవంత్ రెడ్డి వీధి రౌడీలా మాట్లాడుతున్నారని.. అలా మాట్లాడితే ప్రజలు సహించరని చెప్పారు. అనుకుంటే రేవంత్ రెడ్డిని జైలుకు పంపే అవకాశం తమకు ఉందని..కానీసీఎంకేసీఆర్‌నుజైలుకు పంపే అవకాశం రేవంత్ రెడ్డికి ఎప్పటికీరాదన్నారు.జన్మలో కాంగ్రెస్ అధికారంలోకిరాదని..అలాగేరేవంత్ కూడాసీఎంకాలేడనిజోస్యంచెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వారు సర్వెంట్లుగా ఉన్నారని.. కేసీఆర్ తెలంగాణ తేవడంతో తల ఎత్తుకుని తిరుగుతున్నామని ఆయన పేర్కొన్నారు.

మంగళ్‌హాట్‌లో సిలిండర్ పేలుడు

నవ తరంగాలు , మంగళ్‌హాట్

ఓ ఇంట్లో గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా సిలిండర్ పేలడంతోఒకరుమృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్రమైన గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ ఘటనతో మంగళ్‌హాట్ టక్కర్‌వాడి ఉలిక్కిపడింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. టక్కర్‌వాడి ప్రాంతంలో నివాసం ఉండే వీరేందర్ సింగ్ అలియాస్ వీరు సింగ్ (45), సుచిత్ర సింగ్(40) భార్యాభర్తలు. వీరికి షేర్‌సింగ్ (20), మానవ్ సింగ్ అలియాస్‌చోటు(18)సంతానం.వీరేందర్ సింగ్ ఆటో డ్రైవర్. మంగళవారం సాయంత్రం వంట గదిలో సుచిత్ర వంట చేస్తుండగా, మానవ్ సింగ్ మరో గదిలో ఉన్నాడు. మానవ్ సింగ్ ఉన్న గదిలోనే వీరేందర్ సింగ్ పెద్ద సిలిండర్ నుంచి చిన్న సిలిండర్‌లోకి గ్యాస్ రీ ఫిల్లింగ్ చేస్తున్నాడు. ఆ సమయంలో లీకేజీ ఏర్పడటంతో వంట గది నుంచి మంటలు వ్యాపించి ఒక్కసారిగా సిలిండర్లు పేలి పోయాయి.

పెద్ద శబ్దం రావడంతో స్థానికులు వీరేందర్ సింగ్ ఇంటి వద్దకు చేరుకున్నారు. అప్పటికే మానవ్ సింగ్ అలియాస్ చోటు దాదాపు 99 శాతం మంటల్లో కాలిపోయాడు. వీరేందర్ సింగ్‌కు సైతం దాదాపు 80 శాతం గాయాలయ్యాయి. సుచిత్ర సింగ్‌కు రెండు చేతులూ కాలిపోయాయి. వీరిని స్థానికులు వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా, అక్కడి నుంచి నాంపల్లి కేర్ ఆస్పత్రికి అనంతరం డీఆర్‌డీఓ అపోలో ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా కాలిపోయిన మానవ్‌సింగ్ మార్గమధ్యలోనే మృతి చెందాడు. వీరేందర్ సింగ్ ముఖంతో పాటు శరీర భాగాల్లో గాయాలు కావడంతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ ఘటనా స్థలానికి చేరుకొని పర్యవేక్షించారు.

జర్నలిస్టులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

నవ తరంగాలు ,కృష్ణానగర్

జర్నలిస్టులు వృత్తితో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సూచించారు.మంగళవారంసోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన కార్డియాక్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఆయన ప్రారంభించి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు,వారి కుటుంభ సభ్యులకు ఉచిత పరీక్షలు చేయించాడానికి క్రియా ఫౌండేషన్, టీలైన్ 24 టీవీ వ్యవస్థాపకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న వేళ జర్నలిస్టులందరూ ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన జర్నలిస్టులకు మీడియా అకాడమీ నుంచి ఆర్థికసాయం అందించామన్నారు. ఈ సందర్భంగాతెలంగాణఎలక్ట్రానిక్‌మీడియా జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అద్యక్షుడు, టీ లైన వ్యవస్థాపకుడు సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా త్వరలో 119 నియోజకవర్గాల్లో జర్నలిస్టు మిత్రుల కోసం హెల్త్‌క్యాంపునునిర్వహిస్తామన్నారు. హెల్త్ క్యాంపులో సీనియర్ వైద్యుల ఆధ్యర్యంలో జర్నలిస్టుకు బీపీ, షుగర్, బీఎంఐ, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేయూ ప్రధాన కార్యదర్శి మారుతీసాగర్,

టీడబ్ల్యూజేయూ ఉపాధ్యాక్షుడు బీజీ గిరిశ్రీనివాస్‌వాస్,టెంజ్యూకార్యదర్శిరమణ కుమార్, కోవిద సహృదయ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్. అనూహ్య రెడ్డి, టీ లైన్ 24 చైర్మన్ కృష్ణవేణి, సీనియర్ కార్డియాలజిస్ట్ కపర్తి, క్రియా ఫౌండేషన్ కార్యనిర్వహణ కార్యదర్శి సాయికృష్ణా పాల్గొన్నారు.

గోడౌన్‌లో పేలిన సిలిండర్

నవ తరంగాలు ,హైదరాబాదు:

గోడౌన్‌లో సిలిండర్ పేలిన ఘటనలో ఒకరు మృతి చెందగా.. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మంగళహాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. సిలిండర్లలో గ్యాస్‌ను అక్రమంగా నింపుతుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మానవ్ సింగ్ (24) అనే యువకుడు మృతి చెందాడు. మృతుడి తండ్రి నీరజ్ సింగ్ (48), తల్లి సుచిత్ర సింగ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని స్థానికులు డీఆర్‌డీఎల్ అపోలో ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే రాజాసింగ్, పలువురు కార్పొరేటర్లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భార్య సమ్మతి అవసరం లేదు..

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయండి: హైకోర్టు

నవ తరంగాలు ,హైదరాబాద్:

మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్న చెల్లెలికి మూత్రపిండం దానం చేసేందుకు ముందుకొచ్చిన అన్నకు హైకోర్టులో ఊరట లభించింది. భార్య అనుమతి ఉంటే తప్ప కిడ్నీదానంచేసేందుకుఅనుమతించబోమంటూ అపోలో హాస్పిటల్స్ చేస్తున్న వాదనను న్యాయమూర్తి తోసిపుచ్చారు. భార్యాభర్తల మధ్య విడాకుల కేసు నడుస్తున్నందున భార్య సమ్మతి లేకుండానే కిడ్నీ దానానికి అనుమతించాలని, వెంటనే కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్రచికిత్స నిర్వహించాలని అపోలో ఆస్పత్రిని ఆదేశించారు. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ టి.అమర్‌నాథ్‌గౌడ్ మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు.

వివరాలు... నగరానికి చెందిన కె. వెంకట్ నరేన్ (39), బి.మాధురిలు అన్నాచెల్లెళ్లు. మాధురికి 2012లో వివాహమైంది. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న మాధురిని పరీక్షించిన అపోలో వైద్యులు ఆమెకు మూత్రపిండం ట్రాన్స్‌ప్లాంటేషన్ తప్పనిసరని తేల్చారు. వైద్య పరీక్షల అనంతరం వెంకట్ నరేన్ మూత్రపిండాన్ని అమర్చేందుకు అనుకూలంగా ఉందని నిర్ధారించారు. అయితే వెంకట్ నరేన్ భార్య సమ్మతి ఉంటే తప్ప ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్రచికిత్స నిర్వహించబోమన్నారు. దీంతో వెంకట్ నరేన్ హైకోర్టును ఆశ్రయించారు.

ఓ ఫొటో కలిపింది ముగ్గురిని..!

నవ తరంగాలు , హైదరాబాద్

అమ్మా, నాన్నను కోల్పోయిన ఆ అక్కాచెల్లెళ్లు చెల్లాచెదురైపోయారు. అక్కలుఅనాథాశ్రమంలో,చెల్లితాతయ్య, నానమ్మవద్దకు చేరారు.కొన్నాళ్లకు వారు కూడా చనిపోవడంతో చిన్నారి భిక్షాటనతో కడుపు నింపుకునేది. దీంతో అనుకోకుండా ఆమెకు కూడా అక్కలను అక్కున చేర్చుకున్న అనాథాశ్రమమే ఆశ్రయం కల్పించింది. అయితే, వేరే బ్రాంచిలో ఉండడంతో అక్కలు ఎక్కడున్నారో చిన్నారికి తెలియదు. కానీ, ఓ ఫొటో ప్రదర్శన ముగ్గురూ ఒకే చోటుకు చేరేందుకు దోహదపడింది. నాలుగేళ్ల క్రితం తప్పిపోయిన చిన్నారి చెల్లెలు అక్కల చెంతకు చేరింది. వివరాల్లోకి వెళ్తే... హైదరాబాద్‌లోని ఓ ప్రాంతంలో నివసించే దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వీరిలో పెద్దమ్మాయి వయసు 14. రెండో అమ్మాయికి 12 ఏళ్లు. చిన్నమ్మాయికి పదేళ్ల కన్నా తక్కువే. చిన్నతనంలోనే తల్లి చనిపోగా, నాలుగేళ్ల క్రితం తండ్రి చనిపోయాడు. దీంతో బంధువులు ముగ్గురిలో ఇద్దరు బాలికలను అనాథాశ్రమంలో చేర్చారు. మూడో బాలిక నానమ్మ, తాతయ్యల వద్ద ఉంటోంది. కొద్దిరోజుల క్రితం నానమ్మ, తాతయ్య చనిపోవడంతో ఆ బాలిక ఆలనా పాలనా చూసేవారు కరువయ్యారు. కొద్దిరోజులు వీధుల్లోనే భిక్షాటన చేసింది. బాలిక అక్కలను చేర్చిన అనాథాశ్రయ నిర్వాహకులే ఆమెనూ చేరదీశారు. అయితే ఆమెను వేరే బ్రాంచిలో ఉంచారు. ఈ విషయం అక్కాచెల్లెళ్లకు తెలియదు. అదే అనాథాశ్రమానికి చెందిన బ్రాంచ్‌లో తన అక్కలు ఉంటున్నారనే విషయం బాలికకు తెలియదు. ఇటీవల ఆ అనాథాశ్రమం ఫొటో ఎగ్జిబిషన్ పేరిట అనాథ బాలికల ఫొటోలను ప్రదర్శించగా అందులో చెల్లెలి ఫోటో చూసి అక్కాచెల్లెళ్లు గుర్తించారు. దీనిపై అధికారులకు సమాచారం అందించగా, ముగ్గురికీ డీఎన్‌ఏ టెస్టులు చేశారు.తోబుట్టువులేనని తేల్చారు. ఎట్టకేలకు ముగ్గురినీ ఒక్కచోట చేర్చారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన అక్కాచెల్లెళ్లు ఒక్కచోటకి చేరడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను కోల్పోయినా తోబుట్టువులంతా ఒకచోటుకు చేరినందుకు వారు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు.

చావునోట్లోంచి బయటపడ్డాడు..

కాజీపేట (వరంగల్): కాజీపేట జంక్షన్‌లో ఆదివారం రాత్రి ఓ రైల్వే ఉద్యోగి రైలు కిందపడి ప్రాణాలతో బతికి బయటపడ్డాడు. కాజీపేట జీఆర్‌పీ ఎస్సై అశోక్‌కుమార్, రైల్వే కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. డీజిల్ లోకోషెడ్‌లో పని చేస్తున్న శ్రీనివాస్ అనే రైల్వే కార్మికుడు ఎలక్ట్రిక్ లోకోషెడ్ సమీపంలో రైలు పట్టాలు దాడుతుండగా హైదరాబాద్–విశాఖపట్నం వెళ్లే ప్రత్యేక రైలు కింద పడడంతో ఇంజన్ ముందు భాగం క్యాటిల్ గార్డు పట్టాల మధ్య కంకర రాళ్లపై కొద్ది దూరం వరకు లాక్కెళ్లింది. దీంతో రైలు డ్రైవర్ బ్రేక్ వేసి రైలును ఆపడంతో అక్కడే ఉన్న రైల్వే ఉద్యోగులు, ఆర్పీఎఫ్, జీఆర్‌పీ పోలీసులు గమనించి రైలు చక్రాలు, పట్టాల మధ్య చిక్కుకున్న రైల్వే కార్మికుడిని బయటికి తీశారు. అనంతరం రైలు వెళ్లింది. కాగా ఈ ఘటనలో కార్మికుడు స్వల్ప గాయాలతో బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

నలుగురు సీఐల బదిలీ

వరంగల్ అర్బన్‌క్రైం, వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న నలుగురు సీఐలను బదిలీ చేస్తూ వరంగల్ సీపీ తరుణ్ జోషి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒకే పీఎస్‌లో కొందరు అధికారులు చాలాకాలంగా విధులు నిర్వర్తిస్తుండగా, మరికొందరు వీఆర్‌లో ఉన్న వారిని గుర్తించి ఈ బదిలీలు చేసినట్టు సీపీ వెల్లడించారు. బదిలీ ఐనవారు ఒకటి, రెండు రోజుల్లో రిపోర్టు చేయాలని సీపీ ఆదేశాలు జారీ చేశారు.

పేరు ప్రస్తుతం బదిలీ
జి. మహేందర్‌రెడ్డి వీఆర్ కాజీపేట
ఆర్. నరేందర్ కాజీపేట వీఆర్
వై. సతీష్ వీఆర్ మహిళా పీఎస్(సుబేదారి)
ఎండీ.ఉస్మాన్ షరీఫ్ మహిళా పీఎస్(సుబేదారి) వీఆర్

భారం కాకూడదని బలవన్మరణం

నవ తరంగాలు ,వర్ధన్నపేట

అసలే వృద్ధాప్యం.. ఆపై ఆరోగ్య సమస్యలు వారిని మనస్తాపానికి గురిచేశాయి. మానసిక స్థితి కూడా బాగా లేకపోవడం వారికి ఏంచేయాలో తెలియలేదు. ఇక తాము కొడుకు, కూతురికి భారం కాకూడదని భావించారు. అందుకు ఓ కఠిన నిర్ణయం తీసుకున్నారు. వారికి సంబంధం లేని స్థలాని కి వెళ్లి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ హృదయ విదారకమైన సంఘటన వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట శివారులో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.

జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలోని సాగరం నకు చెందిన తాటికాయల సాయిలు(68, ఎల్లమ్మ(55) దంపతులు. వీరికి కుమారుడు, కూతురు ఉండగా వారి కి వివాహాలు అయ్యాయి. తనకున్న ఎకరం పొలంలో వ్యవసాయం చేసుకుంటూ సాగరంలో జీవనం సాగిస్తు న్నాడు. అనారోగ్యం, మానసిక పరిస్థితి బాగాలేక పలు మార్లు ఆస్పత్రిలో చికిత్స పొందారు. అనారోగ్యం కారణంగా పిల్లలకు భారం కాకూడదని దంపతులు భా వించారు. కూతురు రజిత ఉన్న స్టేషన్ ఘన్‌పూర్ వా రం రోజుల క్రితం వెళ్లి, సోమవారం సాయంత్రం తిరు గు ప్రయాణమయ్యారు. జఫర్‌గఢ్ మండలకేంద్రంలో దిగారు. దమ్మన్నపేట గ్రామశివారులోని దుర్గమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. వస్తూవస్తూ పురుగుల మందు డబ్బాను వెంట తెచ్చుకున్నారు. దుర్గ మ్మ ఆలయం పక్కనే ఉన్న ముదిరాజ్ కులస్థుల కమి టీ హాల్‌లో ఆత్మహత్యాయత్నం చేశారు.

ఏ పార్టీ నుంచి ఎవరు?

హుజూరాబాద్ ఉప ఎన్నికపై సర్వత్రా ఉత్కంఠ

నవ తరంగాలు ,వరంగల్:

హుజూరాబాద్ నియోజకవర్గం ఉప ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. నేడో రేపో నోటిఫికేషన్ అంటూ ప్రచారం జోరందుకున్న నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరనే దానిపై రాజకీయ విశ్లేషకుల్లో ఉత్కంఠగా మారింది. నియోజకవర్గంలో రోజు రోజుకూ మారుతున్న రాజకీయ పరిణామాలు, పెరుగుతున్న పార్టీ ఫిరాయింపుల దరిమిలా ప్రధాన పార్టీలు చివరి నిమిషంలో ఎవరిని బరిలోకి దింపుతాయన్నచర్చ సాగుతోంది. ప్రధాన పార్టీలు అభ్యర్థులపై ఆచితూచి వ్యవహరిస్తుండటం మరింత ఉత్కంఠగా మారింది.

టీఆర్ఎస్ అభ్యర్థిపై భారీ కసరత్తు.. ఈటల రాజేందర్ బర్తరఫ్ తర్వాత దూకుడు పెంచిన టీఆర్ఎస్, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, కేడర్‌ను మళ్లీ పోరుకు సిద్ధం చేసింది. ఈటల రాజేందర్ వెంట వెళ్లిన వారిని సొంతగూటికి చేర్చుకుంది. విజయం సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాల అమలుతోపాటు దీటైన అభ్యర్థుల వేటలో మునిగింది. తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో కీలకంగా పనిచేసిన గెల్లు శ్రీనివాస్‌యాదవ్ పేరు టీఆర్ఎస్ అభ్యర్థిగా బాగా వినిపిస్తోంది. బీసీ వర్గానికి చెందిన బీసీ కమిషన్ మాజీ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మాజీ మంత్రి ఎల్.రమణ, పొనగంటి మల్లయ్య పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఓసీలకు టికెట్ వస్తుందనుకున్నా.. కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లో చేరిన పాడి కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి, పెద్దిరెడ్డికి కచ్చితమైన హామీ ఇవ్వడంతో వారు తప్పుకున్నట్లే లెక్క. కాగా, యప్ టీవీ అధినేత, మంత్రి కేటీఆర్‌కు సన్నిహితుడిగా పేరున్న పాడి ఉదయానందరెడ్డి పేరు తాజాగా తెరమీదకు వచ్చింది.



- బీజేపీ నుంచి ఈటల.. లేదంటే ఆయన భార్య జమున
- బీసీలకే టీఆర్ఎస్ టికెట్?
- అభ్యర్థులపై ఇంకా కసరత్తు
- కాంగ్రెస్ నుంచి కొండా సురేఖ..
- లేదంటే దళిత నేతలకు చాన్స్

బీజేపీ నుంచి ఈటల.. కాంగ్రెస్ నుంచి కొండా బీజేపీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ పోటీలో ఉండనున్నారు. అయితే అభ్యర్థి ఎంపిక విషయంలో టీఆర్ఎస్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఒకటీ అర శాతం మార్పులు ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. అదే జరిగితే రాజేందర్ సతీమణి జమునారెడ్డి బరిలో ఉండొచ్చని చెబుతున్నారు. కాగా, నియోజకవర్గానికి ఇన్‌చార్జులను నియమించినా కాంగ్రెస్ ఇంకా స్తబ్దతగానే ఉంది. అయితే ఈ పార్టీ నుంచి మాజీ మంత్రి కొండా సురేఖను బరిలో దింపే అవకాశం ఉన్నట్లు పార్టీవర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఇటీవల ఈ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దామోదర రాజనర్సింహ ప్రెస్‌మీట్‌లో ఇవే సంకేతాలు ఇచ్చారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు. దళిత సామాజిక వర్గం నేతలకు అవకాశం ఇవ్వాలనుకుంటే ఆ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ, వరంగల్‌కు చెందిన దొమ్మాటి సాంబయ్య పేర్లు విన్పిస్తున్నాయి. ఇదిలా వుంటే ఎంపీటీసీల ఫోరం, ఉపాధిహామీ ఫీల్డ్/టెక్నికల్ అసిస్టెంట్లు హుజూరాబాద్ ఉప ఎన్నికను వేదికగా చేసుకుని తమ నిరసనను నామినేషన్ల ద్వారా తెలియజేస్తామని ప్రకటించడం కూడా చర్చనీయాంశం అవుతోంది.

దళితుల అభ్యున్నతికే 'దళిత బంధు'

ప్రభుత్వ విప్ బాల్క సుమన్

నవ తరంగాలు ,కమలాపూర్

దళితుల అభ్యున్నతి కోసమే దళిత బంధు పథకమని రాష్ట్ర ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. కమలాపూర్ మండలంలోని గుండేడు, కొత్తపల్లి, కన్నూరు గ్రామాలలో సోమవారం జరిగిన దళిత ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రభుత్వ విప్‌కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మహిళలు మంగళహారతులతో, బోనాలతో స్వాగతం పలికి విప్ నుదుట తిలకం దిదారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసమే దళిత బంధు పథకం తెచ్చాడన్నారు. తెలంగాణలోని ప్రతీ దళితుడి ఇంట్లో అంబేద్కర్ ఫొటో, అభినవ అంబేద్కర్ సీఎం కేసీఆర్ ఫొటో ఉండాలన్నారు. ఆర్థిక స్థిరత్వం రావడం ద్వారా సామాజిక వివక్షపోయి దళితులకు సమాజంలో గౌరవం రావాలనేదే సీఎం కేసీఆర్ ఆలోచన అన్నారు. గ్రామాలలో డప్పులు కొట్టిన చేతులే, చెప్పులు కుట్టిన చేతులే రుణాలు ఇవ్వాలని అన్నారు. దళిత బంధు పథకం గొప్పతనం రెండేళ్ల తర్వాత తెలుస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దళితులను ఓటర్లగానే చూశారని, దళితుల సమస్యలను, సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కళ్యాణి, సింగల్ విండో చైర్మన్ సంపత్‌రావు, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సర్పంచ్ రాంచందర్‌రావు, లక్ష్మణ్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ భవన్ ఎదుట ఉద్యోగుల నిరసన

రెవెన్యూ కాలనీ, కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ప్రైవేటీకరణ చట్టానికి వ్యతిరేకంగా, విద్యుత్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ ఎదుట విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్స్ మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు రాంబాబు, ఎంవి.రమణారావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎం.శశికుమార్, నార్ల సుబ్రమణ్యేశ్వర్‌రావు, నవీన్, రాజేందర్, ఆనందం, శ్రీరాంనాయక్, కళాధర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే ములుగురోడ్‌లోని ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద విద్యుత్ ఇంజనీర్లు, ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కుమారస్వామి, యాకూబ్, మోహన్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ప్రాంగణంలోనే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వరంగల్ రూరల్ కలెక్టరేట్, కరోనా నిబంధనలకు అనుగుణంగా ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవవేడుకలకు కలెక్టరేట్ ప్రాంగణంలోనే ఏర్పాట్లు చే యాలని కలెక్టర్ హరిత తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు చేయాల్సిన పనులపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడా ది కూడా వేడుకలను కలెక్టరేట్ ప్రాంగణంలోనే జరుగుతాయని ఇందుకు తగినట్లు గా ఏర్పాట్లు చేయాలన్నారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలను అందించిన ఉద్యోగ వివరాలను ఒక్కో శాఖకు ఇద్దరు చొప్పున ఎంపిక చేసి త్వరగా నిర్దేశించిన జాబితాలో పంపించాలని ఆదేశించారు. శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాట్లు ఏవీ ఉండవని, అన్ని శాఖల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి అనంతరం కలెక్టరేట్‌లో జరిగే వేడుకలకు వివిధ శాఖల అధికారులు రావాలన్నారు.

రూ.9.1 కోట్లతో డ్రైనేజీల నిర్మాణం

నవ తరంగాలు ,దేవరుప్పుల

మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికిగాను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నిధులు మంజూరు చేయించారని జడ్పీటీసీ పల్లా భార్గవిరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి తెలిపా రు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఉపాధిహామీ నిధుల నుంచి రూ.9.1 కోట్లు, ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్(ఎస్టీఎస్‌డీఎఫ్) నుంచి రూ. 1.6 కోట్లు, పంచాయత్‌రాజ్ శాఖ నుంచి బీటీ రోడ్ల రెన్యువల్‌కు రూ. 63.60 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. మండలంలో ఇప్పటికే రూ.100 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరిగాయని, మరిన్ని నిధులతో అన్నిరకాల అభివృద్ధి పనులు జరుగుతాయని వివరించారు. వా గులపై రూ. 40 కోట్లతో తొమ్మిది చెక్‌డ్యాములు నిర్మించడంతో సాగునీటి సమస్య

తీరిందన్నారు. గ్రామాల్లో అన్ని వీధులకు సీసీ రోడ్లు, మిషన్ భగీరథలో ఇంటింటికీ తాగునీరు, అన్ని గ్రామాలను కలుపుతూ అంతర్గత బీటీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని వారు తెలిపారు.

రూ.9.1 కోట్లతో సీసీ డ్రైన్లు మంజూరవగా మండల పరిధిలోని 32 గ్రామాలకు నిధులు కేటాయించామన్నారు. బీటీ రెన్యువల్స్‌లో సీతారాంపురం నుంచి కోలుకొండ వరకు రూ.18.96 లక్షలు, పెదమడూరుకు రూ.19.36 లక్షలు, చినమడూరు–బంజరకు రూ. 25.25 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. బీటీ రోడ్లలో భా గంగా దేవరుప్పుల–బోడకుంట తండా–కాశవాడకు రూ. 20 లక్షలు, పొట్టిగుట్ట తండా– కడవెండి– దుబ్బతండాకు రూ. 20 లక్షలు, మాల్యాతండాకు రూ. 20 లక్షలు, పాముల బాయితండాకు రూ. 20 లక్షలు, ధరావత్ తండా– కొత్తతండాకు రూ. 20 లక్షలు, ధర్మగడ్డ తండా– దొడ్ల బండ తండాకు రూ. 20 లక్షలు, దుబ్బ తండాకు రూ.20 లక్షలు, రూ. 20 లక్షలు మంజూరయ్యాయని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డిగూడెం, ధర్మగడ్డతండా సర్పంచ్‌లు బిళ్ల అంజమ్మ, గుగులోత్ సునీత పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కంటే అన్నదానం మిన్న

నవ తరంగాలు ,వరంగల్:

అన్ని దానాల్లో కంటే అన్న దానం మిన్న అని వరంగల్ ఏసీపీ శ్రీ గిరి కుమార్ అన్నారు. ఆకలితో అలమటిస్తున్న బడుగు బలహీన వర్గాలకు పాదచారులకు విద్యార్థులకు వైద్య సిబ్బందికి పలని సేవాదళ్ వారు గత మూడు సంవత్సరాల నుంచి అమావాస్య రోజు అన్నదానం నిర్వహించడం హర్షణీయమన్నారు. ఆదివారం రోజు మధ్యాహ్నం శ్రీ భద్రకాళి దేవాలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి శ్రీ గిరి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మానవత్వం చాటుకున్న మహిళ కానిస్టేబుల్..

నవ తరంగాలు ,పరకాల(వరంగల్):

మానసికస్థితి సరిగాలేని, చినిగిన దుస్తులతో తిరుగుతున్న ఓ మహిళ పట్ల పరకాల పోలీస్‌స్టేషన్ మహిళా కానిస్టేబుల్ ఔదార్యం చూపారు. శనివారం పైడిపల్లి రోడ్డులో పెట్రోలింగ్ చేస్తుండగా కానిస్టేబుల్ సోనికి మానసిక స్థితి సరిగాలేకుండా, చిరిగిన దుస్తులతో తిరుగుతున్న మహిళ కనిపించింది.

దీంతో చలించిపోయిన సోని షాపులో నైటీ కొనుగోలు చేసి సదరు మహిళకు ధరింపజేశారు. అంతేకాకుండా హోటల్‌లో టిఫిన్ తీసుకొచ్చి పెట్టారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని సోని నిరూపించారని స్థానికులు ప్రశంసించారు.

ఆటో నుంచి కిందపడి డ్రైవర్ మృతి

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లకు చెందిన పుచ్చ శ్రీనివాస్(43) అనే ఆటో డ్రైవర్ ఆటో నుంచి దిగబోయి కిందపడి మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడి భార్య కథనం ప్రకారం.. పుచ్చ శ్రీనివాస్ తన ఆటోలో కూతురును ఎంసెట్ పరీక్ష రాయించడానికి తీసుకెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చాక ఆటో దిగుతుండగా కిందపడిపోయి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు మృతి చెందాడు. కొంతకాలంగా గుండెజబ్బుతో బాధపడుతున్నాడని, అతడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని భార్య రజిత శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ ఎస్సై దేవేందర్ తెలిపారు.

www.mogili.com
మొగిలి
బుధవారం 11-8-2021 హైదరాబాద్

మిషన్ 2024

ఇది ఎన్నాళ్ళో వేచిన ఉదయం. ఒకటి రెండు కాదు... 121 ఏళ్ళ నిరీక్షణ ఫలించిన క్షణం. ఆర్మీలో నాయిబ్ సుబేదార్ నీరజ్‌చోప్రా 800 గ్రాముల ఈటెను నేర్పుగా, బలంగా, వ్యూహాత్మకంగా విసిరిన విసురుతో విశ్వవేదికపై అథ్లెటిక్స్‌లో భారత్‌కు మొట్టమొదటిసారిగా ఓ పతకం లభించింది. అదీ... మామూలు మెడల్ కాదు... ఏకంగా స్వర్ణపతకం. వ్యక్తిగత విభాగంలో 13 ఏళ్ళ విరామం తరువాత ఒలింపిక్ గోల్డ్‌తో, మైదానంలో భారత జాతీయ గీతం వినిపించింది. శిక్షణ కోసం హరియాణాలోని గ్రామంనుంచి బస్సులు పట్టుకొని, కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించి, కష్టపడి పైకి వచ్చిన 23 ఏళ్ళ సామాన్య సైనికుడు నీరజ్ నేడు గోల్డెన్ బాయ్ ఆఫ్ భారత్! 1960లో రోమ్‌లో మిల్ఖా సింగ్, 1984లో లాస్ ఏంజెలెస్‌లో పీటీ ఉష లాంటి పరుగుల వీరులకు వెంట్రుకవాసిలో తప్పిన ఒలింపిక్ మెడల్ ఇన్నేళ్ళకు ట్రాక్ అండ్ ఫీల్డ్ (అథ్లెటిక్స్)లో భారత్‌కు దక్కింది. తొలిరోజునే వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయ్ కాంస్యంతో మొదలైన మన టోక్యో ఒలింపిక్స్ ప్రయాణం జావెలిన్‌త్రోలో నీరజ్ అనూహ్య స్వర్ణంతో ఆశావహంగా ముగిసింది. 127 మంది భారీ బృందంతో వెళ్ళిన మనకు దక్కిన ఫలితాలు, నేర్చిన పాఠాలతో భారత క్రీడాచరిత్రలో ఇవి కీలకమైన బంగారు క్షణాలు. ఒలింపిక్స్‌లో 1900 నుంచి నిరుటి దాకా మొత్తం 24 సార్లలో భారత్ సాధించినవి 28 పతకాలే. ఆదివారం ముగిసిన టోక్యో గేమ్స్‌తో మరో 7 మెడల్స్ చేరి, దేశంలో చిరునవ్వులు మొలిచాయి. పతకాల పట్టికలో 2008 బీజింగ్ గేమ్స్‌లో 51వ స్థానంలో నిలిచిన మనం క్రితంసారి 2016 రియో గేమ్స్‌లో రెండే పతకాలతో 67వ స్థానంలో పడ్డాం. కేవలం 32 లక్షల జనాభా ఉన్న మంగోలియాతో ఆ స్థానం పంచుకున్నాం. మన తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ అంత ఉండే క్యూబా, క్రొయేషియాలు సైతం అప్పట్లో అయిదేసి స్వర్ణపతకాలతో టాప్ 20 దేశాల్లో నిలిచాయి. ఆ రకంగా నిరుటితో పోలిస్తే, ఈసారి మనం మెరుగైన 48వ స్థానానికి ఎగబాకాం. తాజా ఒలింపిక్స్ మనకు ఆశ్చర్యకర ఫలితాలిచ్చాయి. తప్పనిసరిగా పతకాలు తెస్తారనుకొన్న కొందరు షూటింగ్, బాక్సింగ్ లాంటి అంశాల్లో నిరాశపరిచారు. అనూహ్యంగా అదితి (గోల్ఫ్), కమల్‌ప్రీత్ కౌర్ (డిస్కస్‌త్రో) లాంటి పలువురు ఆశాకిరణాలుగా అవతరించారు. మన జాతీయ క్రీడ హాకీకి మళ్ళీ ఊపొచ్చింది. ఆకాశంలో సగమనే మహిళలు హాకీ సహా అనేక అంశాల్లో దేశం మనసు గెలిచారు. జాతి ప్రతిష్ఠ పెంచారు. హాకీ పురుషుల విభాగంలో 41 ఏళ్ళ తరువాత ఓ పతకం గెలిచారు. ఆనందం పంచారు. అయితే, మొత్తం మీద చూస్తే మాత్రం భారత ఒలింపిక్స్ బృందం నుంచి ఆశించినన్ని ఫలితాలు రాలేదు. మునుపటి బెస్ట్ (2012 లండన్ ఒలింపిక్స్‌లో 6 మెడల్స్)ను దాటి, ఈసారి 7 మెడల్స్ సాధించి, భవితపై ఆశలు రేపాం. పతకాల సంఖ్య రెండంకెలకు చేరాలనే లక్ష్యాన్ని మాత్రం అందుకోలేకపోయాం. అందుకే ఈ బంగారు క్షణాల్లో చేయాల్సిందీ చాలా ఉంది. మనకు ప్రతిభకు కొదవ లేదు. కానీ, స్వీయ నియంత్రణ, విశ్వవేదికపై ఒత్తిడిని తట్టుకొనే శక్తి లేవు. బీజింగ్‌లో గోల్డ్ మెడలిస్ట్ అయిన షూటర్ అభినవ్ బింద్రా అన్నట్టు 'ఆ ఒక్క శాతమే గెలుపు ఓటముల మధ్య తేడా' తీసుకొస్తుంది. అది గుర్తించాలి. రెండుపూట్లా కడుపు నిండా తినడానికి తిండి కావాలని హాకీ కర్ర పట్టిన రాణీ రామ్‌పాల్, ఇంటి కోసం అడవికెళ్ళి దుంగలు మోసుకొచ్చిన వెయిట్ లిఫ్టర్ మీరాబాయ్, గ్రామంలో ఇంటికి సరైన రోడ్డయినా లేని బాక్సర్ లొవ్లీనా, హాకీలో హ్యాట్రిక్ గోల్స్ కొట్టినా దళితురాలనే ఎగతాళిని ఎదుర్కొన్న వందన... ఇలా ప్రతి అథ్లెట్ ప్రస్థానం ఇప్పుడు స్ఫూర్తి మంత్రం కావాలి. ఈ టోక్యో ఒలింపిక్స్ భారత నారీశక్తికి ప్రతీకగా గుర్తుంటాయి. పితృస్వామ్య సమాజంలో, ఇంటా బయటా ఆహారంలో– విద్యలో– ఉపాధిలో లింగ వివక్ష సాధారణమైన చోట, దళితులు కాబట్టే ఓటమి తప్పలేదనే ఉన్మాదుల మధ్య మహిళలు చేసిన ఈ మ్యాజిక్ అసాధారణం. 2021 దాకా వ్యక్తిగత విభాగాల్లో మనం గెల్చినవి 17 మెడల్స్. వాటిలో స్త్రీలు సాధించినవి అయిదే. కానీ, ఈసారి దేశానికొచ్చిన 5 వ్యక్తిగత పతకాల్లో 3 మహిళలు సంపాదించి పెట్టినవే! ఈసారి మనవాళ్ళు ఏదో ఒక ఆటలో కాక రకరకాల క్రీడాంశాల్లో మెడల్స్ సంపాదించడం గమ నార్హం.

తాజా ఒలింపిక్స్ మనకు ఆశ్చర్యకర ఫలితాలిచ్చాయి. తప్పనిసరిగా పతకాలు తెస్తారనుకొన్న కొందరు షూటింగ్, బాక్సింగ్ లాంటి అంశాల్లో నిరాశపరిచారు. అనూహ్యంగా అదితి (గోల్ఫ్), కమల్‌ప్రీత్ కౌర్ (డిస్కస్‌త్రో) లాంటి పలువురు ఆశాకిరణాలుగా అవతరించారు. మన జాతీయ క్రీడ హాకీకి మళ్ళీ ఊపొచ్చింది. ఆకాశంలో సగమనే మహిళలు హాకీ సహా అనేక అంశాల్లో దేశం మనసు గెలిచారు. జాతి ప్రతిష్ఠ పెంచారు. హాకీ పురుషుల విభాగంలో 41 ఏళ్ళ తరువాత ఓ పతకం గెలిచారు. ఆనందం పంచారు.

ఖతర్ వెనుకే భారత్!

విశ్వవ్యాప్తంగా క్రీడాభిమానులను ఉర్రూతలూగించే ఒలింపిక్ క్రీడాపోటీలు జరిగిన ప్రతిసారీ ప్రపంచవ్యాప్తంగా మన స్థానం గురించి ఆత్మ విమర్శ చేసుకోవడం, మరో నాలుగేళ్ళ వరకు మరిచిపోవడం భారతీయులకు అలవాటుగా మారింది. 121 సంవత్సరాల ఒలింపిక్స్ చరిత్రలో భారతదేశం ఇప్పటి వరకు కేవలం పది స్వర్ణ పతకాలు సాధించగా అందులో 8 కేవలం హాకీ ఆటలో మాత్రమే అని గమనించాలి.

ప్రపంచ అగ్రగామి ఆర్థికవ్యవస్థలలో ఒకటిగా వర్ధిల్లుతున్నా క్రీడారంగంలో మాత్రం అనేక పేదదేశాల కంటే కూడా భారత్ వెనుకబడి ఉందనేది ఒక చేదునిజం. దేశ జనాభాలో యువజనులే అత్యధికంగా ఉన్నప్పటికీ భారత్ ఒలింపిక్ పతకాలు అందుకోవడంలో మాత్రం చిన్నపాటి దేశాలతో సైతం పోటీపడలేకపోవడం విస్మయం కలిగిస్తోంది. స్వర్ణ పతకం సాధించిన నీరజ్‌చోప్రాకు జర్మన్ కోచ్ శిక్షణ ఇవ్వగా రజతం సాధించిన మన తెలుగు బిడ్డ పి.వి. సింధూకు దక్షిణ కొరియా కోచ్ మార్గదర్శకుడు. క్రీడారంగంలో నిపుణులయిన విదేశీయులతో శిక్షణ ఇప్పించే ఆనవాయితీ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో ఉంది. చిన్నపాటి గల్ఫ్ దేశాలు అనేకం ప్రపంచ ఫుట్‌బాల్ పోటీలలో తమకంటూ ఒక ప్రత్యేకస్థానం పొందాయంటే అందుకు కారణం నిష్ణాతులైన క్రీడాదిగ్గజాలను తమ యువ క్రీడాకారులకు కోచ్‌లుగా నియమించడమే.□ క్రీడారంగంలో పురోగతికి పతకాల సాధనే గీటురాయిగా పరిగణిస్తే అమెరికాయే ప్రపంచ అగ్రగామి. టోక్యో ఒలింపిక్స్‌లో ఈ అగ్రరాజ్యం 39 స్వర్ణాలు, 41 రజతాలు, 33 కాంస్యాలు సహా మొత్తం 113 పతకాలు సొంతం చేసుకుంది. 38 పసిడిపతకాలు, 32 రజతాలు, 18 కాంస్యాలతో మొత్తం 88 పతకాలు సాధించుకున్న చైనా రెండోస్థానంలో నిలిచింది. ఆతిథేయి జపాన్ 27 స్వర్ణాలతో మూడోస్థానంలో నిలవగా, ఆ తర్వాత వరుసగా బ్రిటన్ (22 స్వర్ణాలు), రష్యా (20 స్వర్ణాలు) టాప్––5లో నిలిచాయి. ప్రకాశం జిల్లా జనాభా కన్నా తక్కువ జనాభా ఉన్న గల్ఫ్‌దేశం ఖతర్ ఒలింపిక్ పతకాల సాధనలో 41వ స్థానంలో ఉంది. ఈ చిన్న దేశం రెండు స్వర్ణపతకాలు, ఒక రజతం సాధించింది. పతకాల పట్టికలో భారత్ 48వ స్థానంలో ఉంది. అంటే ఖతర్ తర్వాతే మన స్థానం!

ధనిక గల్ఫ్‌దేశాలను పక్కన పెడితే, భారత్‌కంటే ఆర్థికంగా వెనుకబడిన అనేక ఇతరదేశాలు క్రీడలలో మన కంటే చాలా ముందున్నాయి. అవి ప్రణాళికబద్ధంగా క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తూ క్రీడాకారులను తీర్చిదిద్దుతుండగా మన దగ్గరేమో క్రీడామైదానాలు మాయమై అపార్ట్మెంట్లు వెలుస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో మనం ఒలింపిక్స్‌లో పతకాలు ఆశించడమే తప్పు. ధన సంపాదనలోనే కాకుండా గల్ఫ్ దేశాలు అంతర్జాతీయ క్రీడావేదికలపై తమ ప్రాతినిధ్యంతో పాటు విజయకేతనం ఎగురవేయాలని ఆశిస్తున్నాయి. మన దేశంలో క్రికెట్‌పై ఉన్న మోజు అరబ్బు దేశాలలో ఫుట్‌బాల్‌పై ఉంటుంది. అయినప్పటికీ ఇతర క్రీడలపై కూడా ప్రత్యేక ఆసక్తి కనబరుస్తూ వాటిలో సైతం అంతర్జాతీయంగా ఆరితేరడానికి తమ వంతు కృషి చేస్తున్నాయి. బీచ్ వాలీబాల్ అంటే తెలియని ఖతర్ ఆ ఆటలో కాంస్యపతకం సాధించింది. ఇతర దేశాల యువక్రీడాకారులను తమ దేశానికి ఆహ్వానించి, వారిని ప్రోత్సహించి తమ పక్షాన ఆడించే సంప్రదాయం ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలలో ఉంది. అలా ఆ దేశాలు తమ ప్రజానీకానికి ప్రీతిపాత్రమైన ఫుట్‌బాల్‌తో పాటు ఇతర క్రీడలను ఆదరించి ప్రోత్సహించాయి. పేద అరబ్, ఆఫ్రికా దేశాలకు చెందిన ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి వారిని తమ తమ దేశాలకు ఆహ్వానించి సకల సౌకర్యాలు కల్పించి, చివరకు తమ పౌరసత్వం కూడ ఇస్తున్నాయి. వారి ప్రతిభాపాటవాల ఆలంబనతో క్రీడారంగంలో గల్ఫ్ దేశాలు కీర్తిప్రతిష్ఠలు సముపార్జిస్తున్నాయి.

భారత్‌లో మాత్రం అసలు సిసలైన భారతీయులే ప్రతి క్రీడలోనూ ఉన్నారు. వారికి కావాల్సింది కేవలం ప్రోత్సాహం, ఆదరణ. అయితే ఇవే వారికి అందడం లేదనేది క్రీడాభిమానుల ఆవేదన. గతంలో ఒలింపిక్స్‌లో భారతదేశానికి పతకాలు సాధించిన అనేకమంది యువక్రీడాకారులు ప్రస్తుతం కటిక దారిద్ర్యం కారణంగా పొట్టకూటి కోసం కూలీనాలీ చేసుకుంటున్నారు. వారి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది.



కరోనాను మించిన ముప్పు!

ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసిన వార్త. మరోసారి అందరినీ అప్రమత్తం చేసిన విషయం. మనం చేస్తున్న తప్పులనూ, ఇప్పటికైనా చేయాల్సిన మన కర్తవ్యాన్నీ గుర్తు చేసిన సుదీర్ఘమైన శాస్త్ర నివేదిక. 'వాతావరణ మార్పులపై ఏర్పాటైన అంతర్ ప్రభుత్వ సభ్యమండలి' (ఐపీసీసీ) విడుదల చేసిన 6వ అంచనా నివేదిక (ఎఆర్)ను అభివర్ణించాలంటే ఇలాంటి మాటలెన్నో. 'వాతావరణ మార్పు 2021 – ది ఫిజికల్ సైన్స్ బేసిస్' పేరిట వచ్చిన ఈ నివేదిక ముందున్నది ముసళ్ళ పండగ అని గుర్తు చేసింది. ఈ నివేదిక వెలువడ్డ సమయం, సందర్భం కీలకం. ఇటీవల గ్రీసులో, క్యాలిఫోర్నియాలో కార్చిచ్చులు చూశాం, జర్మనీలో వరదలతో వేలమంది నిరాశ్రయులై, నీళ్ళు – విద్యుత్ లేని వైనం తెలుసు. మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో మండిన ఎండలు, ఆపై కుండపోత వానలు, వరదలు, కొండచరియలు విరిగిపడడాలూ చూశాం. వాతావరణ మార్పులతో మానవాళికి ముంచుకొస్తున్న ముప్పును గుర్తుచేసిన ఈ ఘటనల నేపథ్యంలో తాజా నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది.

పారిశ్రామిక విప్లవం మొదలు మానవ కార్యకలాపాల వల్ల పోగుబడ్డ ప్రభావమే వాతావరణంలో శరవేగంగా మార్పు తెస్తోంది. ఉష్ణోగ్రతలో పెరుగుదల, వడగాడ్పులు, అనూహ్య వర్షాలు, కార్చిచ్చులు – ఇలా ఉత్పాతాల దిశగా నడిపిస్తోంది. ఇలాగే సాగితే ఈ 21వ శతాబ్దంలో ప్రపంచ ఉష్ణోగ్రత 1.5 నుంచి 2 డిగ్రీలు పెరిగి, శాశ్వత పర్యవసానాల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. మానవాళికి ఇది కరోనాను మించిన ముప్పు. ఆ సంగతే స్పష్టం చేస్తూ, ఎక్కడెక్కడ, ఎలాంటి అనూహ్య మార్పులు రానున్నాయో చెబుతున్న ఈ నివేదిక మానవాళికి ఓ ముందస్తు హెచ్చరిక. ఎనిమిదేళ్ళ శ్రమతో, ప్రపంచ శ్రేణి శాస్త్రవేత్తలు 234 మంది రూపొందించగా, 195 జాతీయ ప్రభుత్వాలు ఆమోదించిన నివేదిక ఇది. గతంతో పోలిస్తే, మరింత కచ్చితమైన పద్ధతులతో అధ్యయనం చేసి మరీ, 3 వేల పైచిలుకు పేజీల తొలి విడత నివేదికలో నిర్దిష్టమైన అంచనాలు వేశారు. అందుకే, ఈ శాస్త్రీయ జోస్యాన్ని ఆషామాషీగా తీసుకోలేం. భారతీయ నమూనాలను కూడా భాగం చేసుకొని మరీ ఈ అధ్యయనం సాగించారన్నది గమనార్హం. మన దేశంలోనూ అనూహ్యమైన వాతావరణమార్పులు చోటుచేసుకోనున్నాయని 'రెడ్ కోడ్' చూపిందీ నివేదిక. సముద్రమట్టాలు పెరిగి, ముంబయ్, చెన్నై, కొచ్చి, విశాఖపట్నం లాంటి 12 తీరప్రాంత పట్నాలకు ముప్పు తప్పదని హెచ్చరించింది. దక్షిణ భారతావనిలో ఊహించని వర్షాలు ముంచేస్తాయంది. అందుకే, మానవాళిగా మనం చేపట్టాల్సిన చర్యలలో ఇప్పటికే కాలాతీతమైంది అంటున్నారు శాస్త్రవేత్తలు.

మూడు దశాబ్దాల క్రితం ఐపీసీసీ తొలి నివేదికను వెలువరించింది. ఈ 30 ఏళ్ళలో ఇది కీలకమైన 6వ నివేదిక. కానీ, వాతావరణ మార్పులను అరికట్టేలా మనం తగిన చర్యలు చేపట్టామా అన్నది ప్రశ్నార్థకం. భూతాపాన్ని పెంచే వాయువుల విడుదలను రానున్న పదేళ్ళలో తక్షణమే తగ్గించకపోతే కష్టమే. భూతాపం 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ మించి పెరగకుండా జాగ్రత్త పడాలన్నది 2015 నాటి ప్యారిస్ వాతావరణ ఒప్పందం లక్ష్యం. కానీ, కర్బన ఉద్గారాల్ని తగ్గించాలి, అలా తగ్గించే సాంకేతికతను అన్ని దేశాలకూ అందుబాటులోకి తేవడంలో దేశాల మధ్య ఏకాభిప్రాయం, త్రికరణశుద్ధి ప్రయత్నం ఇవాళ్టికీ కానరావడం లేదు. ప్యారిస్ లక్ష్యం విఫలమైతే మళ్ళీ తగ్గించలేని రీతిలో దుష్ప్రభావాలు పడతాయి. తరచూ వరదలు, భరించలేనంత వడగాడ్పులు, విధ్వంసకర దుర్భిక్షాలు తప్పవన్నది శాస్త్రవేత్తల తీవ్ర హెచ్చరిక. ఇప్పటికే అంతరిస్తున్న బ్రిటన్‌లోని పఫిన్ లాంటి చిన్న పక్షుల మొదలు ప్రపంచంలో ఎన్నెన్ని జీవరాశులు అరుదైపోతాయో లెక్కలేదు. ప్రకృతి ఇస్తున్న ఈ సంకేతాలను ప్రపంచ రాజకీయ నేతలు పట్టించుకోకుంటే కష్టం, నష్టం మనకే. పుడమితల్లికష్టాలకూ దలిలో వాయిదా వేసినా తిప్పలు తప్పవు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలు ముందడుగు వేసి, వర్ధమాన దేశాలకూ సాంకేతిక పరిజ్ఞానంలో చేయందించాలి. భారత్ కూడా భూతాపోన్నతి పెంచే వాయువులనూ, కార్బన్ డయాక్సైడ్‌ను వాతావరణం నుంచి తగ్గించాలి. ఇది పర్యావరణ శాఖల బరువే కాదు... ప్రజల జీవనశైలి మార్పుల బాధ్యత కూడా! ఎందుకంటే, కళ్ళెదుటి మార్పుల గురించి ఐపీసీసీ నివేదిక మోగించిన ప్రమాద ఘంటికలు... అక్షరాలా శ్రీశ్రీ అన్న 'యముని మహిషపు లోహఘంటల' చప్పుడే! ఇది ప్రపంచం పెనునిద్దర వదలాల్సిన శబ్దం. పెడచెవిన పెట్టేసి, మాటలతో పొద్దుబుచ్చితే– ఫలితం అనుభవించేది మనమే!

2060 నాటికి కర్బన ఉద్గారాలే లేకుండా చేస్తానంటూనే, మరోపక్క దేశవిదేశాల్లో బొగ్గుతో నడిచే విద్యుత్కేంద్రాలు చైనా కడుతూనే ఉంది. 'వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి భాగస్వామ్య పక్షాల 26వ సదస్సు' (సీఓపీ–26) ఈ అక్టోబర్ – నవంబర్‌లో జరగాల్సి ఉంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత బ్రిటన్ గడ్డపై అత్యంత కీలకమైన సమాలోచనగా భావిస్తున్న ఈ సదస్సుకు అక్కడి బోరిస్ జాన్సన్ ప్రభుత్వం ఏ మేరకు సిద్ధంగా ఉన్నదీ అనుమానమే. మాటకూ, చేతకూ పొంతన లేని అంశాలు ఇలా ఎన్నో!

మూడు దశాబ్దాల క్రితం ఐపీసీసీ తొలి నివేదికను వెలువరించింది. ఈ 30 ఏళ్ళలో ఇది కీలకమైన 6వ నివేదిక. కానీ, వాతావరణ మార్పులను అరికట్టేలా మనం తగిన చర్యలు చేపట్టామా అన్నది ప్రశ్నార్థకం. భూతాపాన్ని పెంచే వాయువుల విడుదలను రానున్న పదేళ్ళలో తక్షణమే తగ్గించకపోతే కష్టమే. భూతాపం 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ మించి పెరగకుండా జాగ్రత్త పడాలన్నది 2015 నాటి ప్యారిస్ వాతావరణ ఒప్పందం లక్ష్యం. కానీ, కర్బన ఉద్గారాల్ని తగ్గించాలి, అలా తగ్గించే సాంకేతికతను అన్ని దేశాలకూ అందుబాటులోకి తేవడంలో దేశాల మధ్య ఏకాభిప్రాయం, త్రికరణశుద్ధి ప్రయత్నం ఇవాళ్టికీ కానరావడం లేదు. ప్యారిస్ లక్ష్యం విఫలమైతే మళ్ళీ తగ్గించలేని రీతిలో దుష్ప్రభావాలు పడతాయి.

బండి మొగిలి
నవ తరంగాలు ఎడిటర్

ఆశగా ఆకాశంవైపు..

వాడిపోతున్న పత్తి, కంది పంటలు ఆందోళనలో రైతులు

నవ తరంగాలు , మోత్కూరు:

జిల్లావ్యాప్తంగా 15 రోజులకుపైగా వరుణుడు ముఖం చాటేశాడు. వర్షాలు కురవక పత్తి, కంది తదితర మెట్ట పైర్లు వాడిపోతున్నాయి. కాలం కలిసి రాక పత్తి, కంది సాగు గిట్టుబాటు కావడంలేదని గత ఏడాది కంటే ఈసారి పత్తి, కంది సాగును రైతులు తగ్గించారు. సాగుచేసిన కొద్దిపాటి పంటలు కూడా ఎండలకు ఎండి, పెట్టుబడులైనా చేతికి వస్తాయా? లేదా? అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలో 4.42లక్షల ఎకరాల్లో వివిధ పంటలుసాగవుతాయనివ్యవసాయాధికారులు అంచనా వేశారు. ఇప్పటికే సుమారు 3.25లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. ఈ ఏడాది జూన్, జూలై నెలల్లో అధికంగా వర్షాలు కురిశాయి. వాగులు, వంకలు పారడం, చెరువులు, కుంటలు నిండి భూగర్భజలాలు పెరగడంతో రైతులు ఎక్కువగా వరి సాగు వైపు మొగ్గు చూపారు. పత్తి, కంది సాగు తగ్గించారు. గత ఏడాది 1,82,6 35ఎకరాల్లో పత్తిపంట సాగుచేయగా, ఈసారి 1,53,000 ఎకరాల్లోనే పత్తిని సాగు చేస్తున్నారు. గతఏడాదికంటే ఈసారి పత్తిసాగు 29,635 ఎకరాలు తగ్గింది. గత ఏడాది 45,875 ఎకరాల్లో కందిని సాగుచేయగా, ఈసారి 30వేల ఎకరాల్లో మాత్ర మే కంది పంటవేయగా, 15,875 ఎకరాల్లో కందిసాగు తగ్గింది.

అదును ప్రకారం వర్షాలు కురవక

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రోహిణి, మృగశిర, ఆరుద్రకార్తెల్లో వర్షాలు కురవడంతో రైతులు ఎంతో ఆనందం గా పత్తి,కంది పంటలు సాగుచేశారు. మొదట్లో అడపాదడపా వర్షాలు కురవడంతో రైతులు పత్తి, కంది చేలల్లో గుంటక లు తోలి, కలుపుతీశారు. మొక్కలు ఏపుగా పెరిగేదశలో వరుసగా (జూలై రెండు, మూడు వారాల్లో) కురిసిన భారీవర్షాల కు పత్తి, కంది చేలు జాలువారి ఎరుపెక్కాయి. గడ్డి(కలుపు) పెరిగింది. నేలలు జాలువారడంతో మొక్కల ఎదుగుదల ఆగిపోయింది. వర్షాలుతగ్గాక రైతులు మరోసారి చేలల్లో గుంటక లు తోలి,కలుపు తీశారు. మొక్కలకు కాంప్లెక్స్, యూరియా కలిపి ఎరువులు వేసి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. 15 రోజులకుపైగా వర్షం కురవకపోవడంతో మొక్కలకు వేసిన ఎరువు వృథా అయ్యింది. మొక్కలు పెరగకపోగా ఎండలకు వాడిపోతున్నాయి. కందిమొక్కలు పెరుగడానికి ఇంకా గడువుఉంది. పత్తి మాత్రం మొలకెత్తిన రెండు నెలల్లోనే కనీసం నాలుగు అడుగుల ఎత్తయినా పెరగాలి. జూలైనెల మధ్యలో అధికవర్షాలు కురిసి నేలలు జాలువారడం, ఇప్పుడు 15రోజుల కు పైగా చినుకు జాడలేకపోవడంతో పత్తి మొక్కలు అడుగు నుంచి అడుగున్నర ఎత్తుమాత్రమే పెరిగాయి. ఇప్పటి వరకు రూ.4,90,000 మొదట్లో వర్షాలు సకాలంలో కురవడంతో విత్తనాలు మంచిగా మొలకెత్తి మొక్కలు శ్రేష్ఠంగా పెరిగాయి. ఇప్పటికీ ఏడుసార్లు గుంటక తోలి, రెండుసార్లు కలుపు తీయించాడు. రెండుసార్లు కాంప్లెక్స్, యూరియా ఎరువులు వేశాడు. ఇప్పటివరకు ఎకరాకు సుమారు రూ.14వేల చొప్పున,రూ.4,90,000 ఖర్చు చేశాడు. జూలైలో అధికంగా వర్షాలు కురవడంతో చేలు జాలుపట్టి మొక్కల ఎదుగుదల కుంటుపడింది. వర్షాలు తగ్గాక గుంటక తోలి ఎరువు వేశాడు. సుమారు 20రోజులుగా వర్షం లేక వేసిన ఎరువు వృథా అయ్యింది.

ప్రవీణ్‌కుమార్‌కు కరోనా పాజిటివ్ అభిమానుల్లో ఆందోళన

నవ తరంగాలు ,నల్లగొండ

నల్ల గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాజ్యాధికార సంకల్ప సభలో పాల్గొన్న బీఎస్పీ రాష్ట్ర సమన్వయకర్త, మాజీ ఐపీఎస్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావటంతో జిల్లా అధికారులు అప్రమత్తమయయ్యారు. వైరస్ సోకడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చేరిన ప్రవీణ్‌కుమార్‌ను పరీక్షించినవైద్యులుఆరోగ్యం నిలకడగానే ఉందని,కరోనా పాజిటివ్ స్వల్ప లక్షణాలు ఉన్నట్లుధ్రువీకరించారు.ప్రవీణ్‌కుమార్‌కు నల్లగొండ సభకు రాకముందే కరోనా పాజిటివ్ వచ్చి ఉంటుందన్న అనుమానాన్ని జిల్లా వైద్యశాఖ వర్గాలు వ్యక్తంచేస్తున్నాయి. కరోనా పాజిటివ్ లక్షణాలు బయటికి కనిపించాలంటే కనీసం మూడు నుంచి ఏడురోజుల సమయం పడుతుంది. ప్రవీణ్ కుమార్ ఈ నెల 8వ తేదీసాయంత్రం నల్లగొండకు రాగా రెండురోజుల అనం తరం మంగళవారం ఉదయమే లక్ష ణాలు బయటపడ్డా యంటే నల్లగొం డకు రాకముందే ఆయన కరోనా బారిన పడి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రవీణ్ కుమార్ సభలో ఆయనతో సన్నిహితంగా మెలిగిన వారంతా ఏమా త్రం లక్షణాలు, అనుమానం ఉన్నా ఎంతమందికైనా కరోనానిర్ధారణపరీక్షలునిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు తెలిపారు.

నాడు కేసీఆర్ సభ అనంతరం...

నాగార్జున సాగర్ ఉప ఎన్నిక సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీన హాలియాలో జరిగిన బహిరంగ సభలోనే సీఎం కేసీఆర్‌కు కరోనా సోకింది. ఆ సమయంలోనే తాజా ఎమ్మెల్యేనోములభగత్,నియోజకవర్గంలో కీలక నేత ఎంసీ కోటిరెడ్డిలు కరోనా బారిన పడ్డారు. వీరిద్దరూ సభ జరిగినంత సేపు సీఎం పక్కనే ఉన్నారు. ఆ సభ తర్వాత సాగర్ నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూడగా, పదుల సంఖ్యలో మృతిచెందారు. దీంతో కరోనా తీవ్రతను తగ్గించేందుకు ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి స్వయంగా హాలియాలో జిల్లా వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

అంతా తానై నడిపించిన ప్రవీణ్‌కుమార్

తాజాగా వేలాది మంది పాల్గొన్న సభలో ప్రవీణ్‌కుమార్‌ప్రధానఆకర్షణగా ఉన్నారు. ఆయనకు రక్షణగా పెద్దసంఖ్యలో స్వేరో సభ్యులు సమీపంగా ఉన్నారు. వారిని కంట్రోల్ చేసేందుకు ప్రవీణ్ కుమార్ ప లు మార్లు వారి వద్దకు వెళ్లి శాంతంగా ఉండా లంటూ ఆదేశించారు. దీంతో స్థానికంగా సభకు హాజ రై ప్రవీణ్‌కుమార్‌కు సమీపంగా మెలిగిన వారు కొంత ఆం దోళనలో ఉన్నారు.

బదిలీ అయిన ఏఈలకు పోస్టింగ్స్

నల్లగొండ టౌన్/మిర్యాలగూడ అర్బన్, బదిలీ అయిన విద్యుత్ శాఖ ఏఈలకు పోస్టింగ్స్ కేటాయిస్తూ ఎస్ఈ చంద్రమోహన్ మంగళ వారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండురోజుల్లో వారికి కేటాయించినమండలాల్లోవిధుల్లోచేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డి. కిషన్‌లాల్(మిర్యాలగూడ రూరల్), డి. శ్రీకాంత్ (ఎస్పీఎం, మిర్యాలగూడ), ఎ.బాలు(హాలియా), కె.దీప్తి (ఎంఅండ్‌పీ, నల్లగొండ), కె.సంజీవ(శాలిగౌరారం),కె. వెంకట్‌రెడ్డి(మిర్యాలగూడ టౌన్-1),డి. వి.కె.వర్మ(ఎంఅండ్‌పి-1,నల్లగొండ),సీ. హెచ్.రాజు(టెక్నికల్ సర్కిల్ ఆఫీస్),సిహెచ్.రాజశేఖరాచారి(కనగల్),జి. శ్రీనివాస్(నల్లగొండటౌన్-3), పి.వెంకటేశం(నిడమనూర్), సి హెచ్. వెంకటేశం(జిల్లాస్టోర్స్). ఎన్.శ్రీనివాస్ రెడ్డి(కమర్షియల్, సర్కిల్ కార్యాలయం), ఎల్. శ్రీను(దామరచర్ల)లకు పోస్టింగ్స్ ఇచ్చారు.

డిగ్రీ పరీక్ష రాసిన ఎమ్మెల్యే

నల్లగొండ: నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీడిగ్రీపరీక్షరాశారు.నల్లగొండ పట్టణంలోని నాగార్జున కళాశాలలో సోమవారం జరిగిన బీఏ మొదటి సెమిస్టర్ పరీక్షకు ఆయన హాజరయ్యారు. ఈ నెల 16వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి.

అత్తింటివారు దూషించడంతో..

మిర్యాలగూడ(నల్లగొండ):అట్రాసిటీ కేసు నమోదు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఓ యువకుడుపోలీస్‌స్టేషన్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో సోమవారం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు.. మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్‌కు చెందిన గ్యార సాయికుమార్, ఇందిరమ్మకాలనీకిచెందినసౌజన్యను ఏడాదిన్నర క్రితం కులాంతర వివాహం చేసుకున్నాడు. కొద్ది రోజులుగా దంపతుల మధ్య తగాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో సౌజన్య కుటుంబ సభ్యులు సాయికుమార్‌ను బంధువుల సమక్షంలో కులం పేరుతో దూషించారు. ఈ విషయంపై సాయికుమార్ తల్లి సైదమ్మ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్య తీసుకోవాలని కోరుతూ ఈ నెల 6వ తేదీన వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా, పోలీసులు కేసు నమోదు చేయకుండా తాత్సారం చేస్తున్నారని సాయికుమార్ మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యంలోనే సాయంత్రం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న సాయికుమార్ వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బా తెరిచి తాగాడు. గమనించిన పోలీసులు వెంటనే అతడిని ఏరియా ఆస్పత్రికి తరలించారు.ప్రస్తుతంసాయికుమార్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతీకార హత్యలు

నవ తరంగాలు నల్లగొండ క్రైం:

- నల్లగొండ జిల్లా నీలగిరిలో ప్రతీకార హత్యలు
- భూమి సరిహద్దులపై కొన్నాళ్లుగా వివాదం
- తమ్ముడిని చంపిన అన్న కుమారులు
- అదేరోజు రాత్రి అన్నను చంపేసిన తమ్ముడి బంధువులు

ఇద్దరూ అన్నదమ్ములు..కొన్నేళ్లుగా పొలం సరిహద్దుల విషయంలో ఇరు కుటుంబాల మధ్య వివాదం కొనసాగుతోంది.. ఇదే క్రమంలో ఉదయం అన్న కుమారులు ఇద్దరు కలిసి తమ్ముడి (బాబాయి)ని దారుణంగా చంపేయగా..తమ్ముడి సమీప బంధువులు అదేరోజు రాత్రి అన్నను మట్టుబెట్టి ప్రతీకార హత్యకు పాల్పడ్డారు. నల్లగొండ జిల్లా కేంద్రానికి శివార్లలో ఉన్న అక్కలాయిగూడెంలో ఆదివారం జరిగిన ఈ హత్యలు కలకలం రేపాయి.పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా కేంద్రం శివారు అక్కలాయిగూడేనికి చెందిన ఆవుల పాపయ్య,లక్ష్మమ్మదంపతులకుసోములు, కాశయ్య (63), రామస్వామి (57), సైదులు కుమారులు.

తల్లిదండ్రులు గతంలోనే నలుగురు కుమారులకు 4.5 ఎకరాల చొప్పున పంచారు. వారు వేర్వేరుగా సాగు చేసుకుంటున్నారు. ఇందులో కాశయ్య, రామస్వామి కుటుంబాల మధ్య ఏడేళ్లుగా గెట్టు పంచాయితీ నడుస్తోంది. పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకున్నా పరిష్కారం కాలేదు. ఈ క్రమంలో రామస్వామి బోరు మోటార్ వేసేందుకు ఆదివారం ఉదయం పొలం దగ్గరికి వెళ్లాడు. అప్పటికే బావి వద్ద ఉన్న కాశయ్య కుమారులు మల్లేశ్, మహేశ్‌లు రామస్వామితో గొడవకు దిగారు.తీవ్రంగా ఆవేశానికి లోనై గెట్టు మధ్యలో ఉన్న హద్దురాయిని తీసి తలపై మోదడంతో రామస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు మాటేసి ప్రతీకారం.. రామస్వామి హత్యపై ఆగ్రహించిన సమీప బంధువులు.. ప్రతీకారంగా కాశయ్యను చంపాలని నిర్ణయించుకుని,నిఘా వేశారు.ఆదివారం రాత్రి మద్యం తాగి ఒంటరిగా గ్రామంలోకి వస్తున్న కాశయ్యను గమనించారు. శివార్లలోనే అడ్డుకుని, కర్రలతో తలపై బలంగా మోదారు. దాంతో కాశయ్య అక్కడిక్కడే మృతిచెందాడు. స్థానికులు సోమవారం ఉదయం కాశయ్య మృతదేహాన్నిగుర్తించారు.హత్య,ప్రతీకార హత్యలతో అక్కలాయిగూడెం వణికిపోయింది. పోలీసులు ఘటనా స్థలాన్నిపరిశీలించి,కేసు నమోదు చేశారు. రామస్వామికుమారుడుకిరణ్‌అదుపులోకి తీసుకొని విచారించారు. కుటుంబాల మధ్య భూ వివాదం కొనసాగుతున్నా.. ఉద్యోగరీత్యా తాము దూరం గా ఉన్నామని కిరణ్ స్పష్టం చేసినట్టు తెలిసింది.

టీఆర్ఎస్ ఎమ్మెల్యేకు స్వేరోస్ సభ్యుడి స్ట్రాంగ్ వార్నింగ్

నల్గొండ: మాజీ మంత్రి ఈటల రాజేందర్ రాజీనామాతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. ఈ నేపథ్యంలోనే టీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ప్రజలకు సేవ చేస్తానంటూ తన పదవికి రాజీనామా చేసి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగస్టు 8న బీఎస్పీలో చేరారు. అనంతరం ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దళిత బంధు కోసం రూ.1000 కోట్లు ఖర్చు పెడుతున్నామని అంటున్నారు.. ఆ డబ్బులు ఎవరివని ప్రవీణ్ కుమార్ సీఎం కేసీఆర్‌ని ప్రశ్నించారు.

మరోవైపు టీఆర్ఎస్ ఎమెల్యే గ్యాదరి కిషోర్, మరికొందరు అధికారం పార్టీ నేతలు సోమవారం .. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలపై మండిపడ్డారు. సీఎం కేసీఆర్‌పై ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తే ఊరుకోమని కౌంటర్ ఇచ్చారు. దీంతో తమ నాయకుడు ప్రవీణ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తేసహించేదిలేదని స్వేరోస్‌సభ్యులు తీవ్ర స్థాయిలో ప్రతి విమర్శలు చేస్తున్నారు.

ఈ క్రమంలోనే స్వేరోస్ సభ్యుడు సంపత్ అనే వ్యక్తి పేరుతో ఓ ఆడియో కాల్ వైరల్‌గా మారింది. ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్‌కు ఫోన్ చేసిన సంపత్..'నీది ప్రవీణ్ కుమార్‌ను విమర్శించే స్థాయా' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. మరోసారి ప్రవీణ్ కుమార్‌పై ఇష్టం వచ్చినట్లుమాట్లాడితే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చాడు. పద్ధతి మార్చుకోవాలని హితవు పలికాడు. ఏడేళ్లు గడిచిన తర్వాత ఇప్పుడుదళితబంధుగుర్తుకువచ్చిందా మీకు అని ప్రశ్నించాడు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

కొండమల్లేపల్లి/నల్లగొండరూరల్, రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాల ని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి, కొండ మల్లేపల్లి, కొల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీలలో నల్లగొండ నుంచి దేవరకొండకు వెళ్లే రహదారి ఇరువైపు ల నాటిన మొక్కలను కలెక్టర్ పరిశీలించారు.నీరు సేందుకుపాదులు తీసి,కలుపు మొక్కలనుతొలగించాలని సూచించారు. చిన్నఅడిశర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 10ఎకరాల్లో ఏర్పాటు చేసిన బృహత్ పల్లెప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఆయనవెంట డీపీవో విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవో బాలరాజురెడ్డి, తహసీల్దార్ సరస్వతి, సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, లింగంయాదవ్, రవినాయక్ ఉన్నారు. నల్లగొండ మండల పరిధిలోని జి చెన్నారం, కొ త్తపల్లి గ్రామాల రహదారివెంట ఉన్న మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. కొత్తపల్లి గ్రామ సమీపంలో నాటిన కొన్ని మొక్కలు ఎండిపోయాయని, నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుం టామన్నారు. కలెక్టర్ పర్యటనలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

పెద్దవూర: విద్యుదాఘాతంతో మాజీ సర్పంచ్ మృతిచెందారు. నల్లగొండ జిల్లాలో సోమ వారం ఈ ఘటన చోటు చేసుకుంది. పెద్దవూర మండలం శిర్సనగండ్ల గ్రామానికి చెందిన బూరుగు గోపాల్ (54) వ్యవసాయం చేస్తున్నారు. వరినాటు వేసేందుకు మడులకు తడి అందించేందుకు ఉదయం వ్యవసాయ భూమి వద్దకు వెళ్లాడు. బోరు పోయకపోవడంతో పక్కనే ఉన్న రైతు బోరును చూసేందుకు వెళ్లాడు. కాగా, పక్కనే ఉన్నబత్తాయి తోట రైతు వ్యవసాయ బోరుకు విద్యుత్ సరఫరా కోసం ఫెన్సింగ్ మీదుగా బంజరు కేబుల్ తీగను తీసుకెళ్లాడు. బంజరు కేబుల్ వైరు ఎక్కడో తెగిపోయి ఫెన్సింగ్‌కు విద్యుత్ సరఫరా అవుతోంది. గోపాల్ గతంలో శిర్సనగండ్ల పంచాయతీకి సర్పంచ్‌గా పనిచేశారు

క్షేత్రపాలకుడికి ఆకుపూజ

యాదాద్రి టౌన్, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకుపూజాపర్వాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండపైన విష్ణుపుష్కరిణి, పాతగుట్ట ఆలయంలో కొలువుదీరిన ఆంజనేయుడిని ఆరాధిస్తూ అర్చకులు పంచామృతాలతో అభిషేకించారు. సింధూరం, వివిధ పూలమా లలతో అలంకరించి నాగవల్లీ దళార్చన లు నిర్వహించారు. ముందుగా ప్రధానాలయంలో స్వయంభువులను కొలిచిన అర్చకులు బాలాలయంలో కవచమూర్తులకు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకం, అర్చనలుచేసి, హోమం, నిత్య తిరుకల్యాణ వేడుకలను నిర్వహించారు.ఆండాళ్ తిరునక్షత్ర వేడుకల్లో భాగంగా బాలాలయంలో ఆండా ళ్ అమ్మవారిని వేదమంత్రాలతో స్నపన తిరుమంజనాలు నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. వివిధ విభాగాల ద్వారా రూ.9,38,099 ఆదాయం సమకూరిందని దేవస్థాన అధికారులు తెలిపారు. పాతగుట్ట లక్ష్మీనర సింహస్వామికి యాదగిరిగుట్టకు చెందిన ఆండాలమ్మ 13గ్రాములతో తయారు చేయించిన బంగారు ఆభరణాన్ని, పట్టు చీర,దోవతినికానుకగాబహూకరించారు.

నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్‌లో
675 అప్రెంటిస్‌లు

హైదరాబాద్: ప్రభుత్వరంగ సంస్థ అయిన నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎల్సీ) వివిధ విభాగాల్లో అప్రెంటిస్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. ఆసక్తి, అర్హత కలిగినవారు ఆన్‌లైన్‌లో అప్లయ్‌చేసుకోవాలని సూచించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 675 అప్రెంటిస్‌లను భర్తీ చేస్తున్నది. ఇందులో ఫిట్టర్, ఎలక్ట్రిషన్, మెకానిక్, వెల్డర్, టర్నర్ వంటి ట్రేడ్‌లు ఉన్నాయి. ఆన్‌లైన్ అప్లికేషన్‌లు ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నాయి. ఎంపికైనవారికి ఏడాదిపాటు శిక్షణ అందిస్తారు.

మొత్తం ఖాలీలు:675
ఇందులో ఫిట్టర్ 90, టర్నర్ 35, మెకానిక్ (మోటార్ వెహికిల్) 95, ఎక్ట్రిషియన్ 90, వైర్‌మెన్ 90, మెకానిక్ 10 (డీజిల్ 5, ట్రాక్టర్ 5), కార్పెంటర్ 5, ప్లంబర్ 5, స్టెనోగ్రాఫర్ 15, వెల్డర్ 90, పాసా 30, అకౌంటెంట్ 40, డాటా ఎంట్రీ ఆపరేటర్ 40, హెచ్ఆర్ అసిస్టెంట్ 40 చొప్పున ఉన్నాయి.
అర్హతలు:సంబంధిత ట్రేడ్‌లో ఐటీ, డిగ్రీలో బీకామ్, బీబీఏ, బీసీఏ, బీఎస్సీ ఉత్తీర్ణులవాలి. అభ్యర్థులు 14 ఏండ్ల పైబడినవారై ఉండాలి.
ఎంపిక ప్రక్రియ:అకడమిక్ వెయిటేజీని బట్టి
దరఖాస్తు విధానం:ఆన్‌లైన్‌లో
దరఖాస్తులు ప్రారంభం:ఆగస్టు 16
దరఖాస్తులకు చివరితేదీ:ఆగస్టు 25
వెబ్‌సైట్: https://www.nlcindia.in/

బీఈఎల్‌లో ఇంజినీరింగ్ అప్రెంటిస్‌లు

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ సంస్థ, నవరత్న కంపెనీ అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్) గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ అప్రెంటిస్‌ల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి, అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని కోరింది. శిక్షణ కాలం ఏడాదిపాటు ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తులు ఈనెల 29 వరకు అందుబాటులో ఉంటాయి. ఎంపికైనవారు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుంది. ఎలాంటి రాతపరీక్ష లేకుండా.. అకడమిక్ స్కోర్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.
మొత్తం అప్రెంటిస్‌లు:50
ఇందులో మెకానికల్ ఇంజినీరింగ్ 20, కంప్యూటర్ సైన్స్ 10, ఎలక్ట్రానిక్స్ 10, సివిల్ ఇంజినీరింగ్ 10 చొప్పున ఖాళీలు ఉన్నాయి.
అర్హతలు:బీఈ లేదా బీటెక్‌లో మెకానికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ టెక్నాలజీ అండ్ కంప్యూర్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్ అండ్ ఎలక్ట్రానిక్స్, సివిల్ ఇంజినీరింగ్ చేసి ఉండాలి. 2021, నవంబర్ 30 నాటికి 25 ఏండ్ల లోపువారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
ఎంపిక ప్రక్రియ:బీఈ లేదా బీటెక్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా.
దరఖాస్తు విధానం:ఆన్‌లైన్‌లో
అప్లికేషన్ ఫీజు:రూ.500
దరఖాస్తులకు చివరితేదీ:ఆగస్టు 29
వెబ్‌సైట్: https://www.bel-india.in/, www.mhrdnats.gov.in

భారత ఇలెక్ట్రానిక్స్
BHARAT ELECTRONICS

యాప్ చదువులు కొత్తకొత్తగా!

హైదరాబాద్, కరోనా వచ్చి బ్లాక్ బోర్డు చదువునుమినీస్క్రీన్‌చదువుగామార్చేసింది. ఇదే అదనుగా పలు ఎడ్యుటెక్ కంపెనీలు రంగప్రవేశం చేసి ఆన్‌లైన్ క్లాసులను నిర్వహిస్తున్నాయి. ఒకే టీచర్ ప్రతీసారి స్క్రీన్ మీద కనిపిస్తే పిల్లలకు బోర్ కొడుతుందన్న ఉద్దేశంతో ఈ కంపెనీలు టాపిక్‌ను బట్టి టీచర్ల ఎంపిక చేస్తున్నాయి. రోజుకో కొత్త టీచర్.. కొత్త విధానంలో బోధించటంతో విద్యార్థులు కూడా ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. పరీక్షలు నిర్వహించటంతో పాటు క్విజ్, పదకేళి వంటి వాటినీ నిర్వహిస్తుండటంతో పిల్లలు అలసిపోకుండా చురుగ్గా పాఠాలు వింటున్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ఇలాంటి ఆన్‌లైన్ క్లాసుల్లో చేర్పిస్తున్నారు. ఆన్‌లైన్ క్లాసుల కోసం యాప్‌లో రిజిస్టర్ చేసుకొని, ఫీజు కడితే సరి. క్లాస్ షెడ్యూల్ వచ్చేస్తుంది. సమయానికి క్లాస్ వినటమే తరువాయి. ఆన్‌లైన్‌లో గణిత పాఠ్యాంశాలు నేర్పించే క్యూ మ్యాథ్స్ సంస్థ 1-12వ తరగతి వరకు అన్ని బోర్డుల పిల్లలకు ఆన్‌లైన్‌లో పాఠాలు చెప్తున్నది. బైజూస్‌లో యాప్ సైతం ఇదే తరహా ఆన్‌లైన్ క్లాసులను నిర్వహిస్తున్నది. టీచర్ల రిక్రూట్‌మెంట్ కోసం బైజూస్ నోటిఫికే షన్‌ను జారీచేస్తూ.. ఇంటర్వ్యూ, డెమో, స్క్రీనింగ్ ద్వారా టీచర్లను ఎంపికచేసుకుంటున్నది. అన్‌అకాడమీ ఆన్‌లైన్ లెర్నింగ్ వేదిక కూడా డెమో వీడియోల ఆధారంగా టీచర్లను ఎంపికచేస్తున్నది. ఇందులో ఏ తరగతుల వారికైనా పాఠాలు చెప్పవచ్చు. ఎవరైనా బోధించవచ్చు. ఎలాంటి సబ్జెక్టునైనా చెప్పవచ్చు. వేదాంతు వెబ్‌సైట్, యాప్ కూడా ఇలాంటిదే. ఎల్‌కేజీ నుంచి 12వ తరగతి వరకు మనకు నచ్చిన సబ్జెక్టును

BYJU'S The Learning App
unacademy

బోధించవచ్చు. పార్ట్‌టైమ్‌లో 4 గంటల పాటు, ఫుల్‌టైమ్‌లో 6-8 గంటల పాటు బోధించాల్సి ఉంటుంది. అమెరికాలో అత్యధిక విద్యార్థులు వేదాంతు యాప్‌ను వినియోగిస్తున్నారు. కరోనా వల్ల స్కూళ్లు మూతపడి ఎంతోమంది ప్రైవేట్ స్కూల్ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి ఈ యాప్‌లు ఉపాధినిస్తున్నాయి.
మన పిల్లలకు పక్క రాష్ట్ర టీచర్ల చదువులు ఒకప్పుడు కేరళ టీచర్లు అంటే గొప్ప పేరు. కేరళ టీచర్లతో బోధన అని మన దగ్గర స్కూళ్లు బోర్డులు కూడా పెట్టుకొన్న రోజులున్నాయి. తల్లిదండ్రులు కూడా పిల్లలను ఆ స్కూళ్లలోనే చేర్పించిన రోజులున్నాయి. ఆ తర్వాతమనటీచర్లుకూడాఇంగ్లిష్‌పరిజ్ఞానం పెంచుకోవటంతో కేరళ టీచర్ల మోజు తగ్గింది. తాజాగా ఆన్‌లైన్ క్లాసులతో మళ్లీ ఇతర రాష్ట్రాల టీచర్లు చెప్పే పాఠాలు వినే రోజులు వచ్చేశాయి. విద్యార్థులు క్లాస్ వినేందుకు లాగిన్ కాగానే.. హాయ్ చిల్డ్రన్స్. ఐయామ్ సబితాబెనర్జీ. ఐయామ్ ఫ్రం వెస్ట్‌బెంగాల్. టుడే వీ డిస్కస్ ఎబౌట్ ది లెసన్ అంటూ ఒక రోజు ఒక టీచర్, మరుసటి రోజు ఢిల్లీకి చెందిన రీటా టీచర్, ఆ మరునాడు తమిళనాడుకు చెందిన సుబ్రహ్మణ్యం టీచర్ వచ్చి పాఠాలు చెప్పటం విద్యార్థులకు కొత్త అనుభూతి కలిగిస్తున్నది.

ఏకగ్రీవంగా ఎన్నికైన
ఏకైక రాష్ట్రపతి ఎవరు?

1. భారతదేశంలో పరిపాలన మొత్తం రాష్ట్రపతి పేరు మీదనే కొనసాగుతుందని తెలిపే అధికరణ?
1) 53
2) 74
3) 75
4) 77
2. రాష్ట్రపతి ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించాం?
1. ఫ్రాన్స
2. ఐర్లాండ్
3. అమెరికా
4. నార్వే
3. రాష్ట్రపతిని ఎన్నుకునే 'ఎన్నికల గణం'లో కింది వారిలో సభ్యులు కానివారు?
1. పార్లమెంట్ ఉభయసభలకు ఎన్నికైన సభ్యులు
2. పార్లమెంట్ ఉభయసభలకు నియామక సభ్యులు
3. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికైన సభ్యులు
4. కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఎన్నికైన సభ్యులు
4. కింది వాటిలో భారత రాష్ట్రపతి అధికారం కానిది?
1) సమన్
2) ప్రోరోగ్
3) డిజల్యూషన్
4) అడ్జర్న
5. భారత రాష్ట్రపతికి కింది వాటిలో ఏ రకమైన వీటో అధికారం లేదు?
1) నిరపేక్ష వీటో
2) సస్పెన్సివ్ వీటో
3) పాకెట్ వీటో
4) క్వాలిఫైడ్ వీటో
6. భారత రాష్ట్రపతి ఎన్నికల్లో రెండో లెక్కింపు ద్వారా ఎన్నికైన ఏకైక రాష్ట్రపతి ఎవరు?
1) నీలం సంజీవరెడ్డి
2) వి.వి. గిరి
3) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
4) ఆర్.వెంకట్రామన్
7. కింది ఏ బిల్లులు విషయంలో రెండు సభల మధ్య వైరుధ్యం వస్తే రాష్ట్రపతి సంయుక్త సమావేశంను ఏర్పాటు చేస్తాడు?
1) సాధారణ బిల్లు
2) ద్రవ్య బిల్లు
3) రాజ్యాంగ సవరణ బిల్లు
4) పైవన్నీ
8. భారత రాష్ట్రపతి ఏ సందర్భంలో ఆర్డి-నెన్స్ జారీ చేస్తాడు?
1) పార్లమెంట్ సమావేశంలో ఉన్నప్పుడు
2) పార్లమెంట్ సమావేశంలో లేనప్పుడు
3) పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో ఉన్నప్పుడు
4) పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ఉన్నప్పుడు
9. భారత రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను కోరే అంశాన్ని ఏ రాజ్యాంగం నుంచి స్వీ-కరించాం?
1) ఫ్రాన్స
2) అమెరికా
3) ఐర్లాండ్
4) కెనడా
10. భారతదేశంలో జాతీయ అత్యవసర పరిస్థితిని ఎన్నిసార్లు విధించారు?
1) 1
2) 2
3) 3
4) 4
View Answer
11. ప్రభుత్వానికి అత్యవసర ఖర్చు నిమిత్తం భారత రాష్ట్రపతి వద్ద ఉండే ప్రత్యేక నిధి?
1) భారత సంఘటిత నిధి
2) భారత అగంతుక నిధి
3) భారత ప్రభుత్వ ఖాతా
4) పైవన్నీ సరైనవే
12. భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌ను బి.ఆర్. అంబేడ్కర్ 'మృత పత్రంగా' పే-ర్కొన్నారు?
1) 352
2) 356
3) 360
4) పైవన్నీ
13. సుప్రీంకోర్టు ఏ కేసులో ఇచ్చిన తీర్పు తర్వాత రాష్ట్రపతి పాలన విధించడం (ఆర్టికల్-356) తగ్గింది?
1) ఇందిరాసహనీ కేసు
2) రామ్‌లాల్ కేసు
3) కేశవానంద భారతీ కేసు
4) ఎస్.ఆర్.బొమ్మెకేసు
14. ఏకగ్రీవంగా ఎన్నికైన ఏకైక రాష్ట్రపతి ఎవరు?
1) బాబు రాజేంద్రప్రసాద్
2) జాకీర్ హుస్సేన్
3) నీలం సంజీవరెడ్డి
4) జ్ఞానీ జైల్‌సింగ్
15. భారత రాష్ట్రపతిగా అత్యధిక సార్లు పోటీచేసిన వ్యక్తి?
1) బాబు రాజేంద్రప్రసాద్
2) సర్వేపల్లి రాధాకృష్ణన్
3) నీలం సంజీవరెడ్డి
4) చౌదరి హరిరామ్

కొలువులకు రాచబాట..

కొత్త జిల్లాలు, జోన్ల ప్రకారం మూడు క్యాడర్లుగా పోస్టుల పునర్వ్యవస్థీకరణ
ఉద్యోగ నియామకాలకు మార్గం సుగమం
సొంత జిల్లాలోనే పనిచేసే అవకాశం
స్థానికులకే 95 శాతం ఉద్యోగావకాశాలు
విద్యా పరంగానూ వెనుకబడిన జిల్లాలకు మేలు
నూతన జోనల్ విధానంతో విస్తృత ప్రయోజనాలంటున్న విద్యార్థి, ఉద్యోగ వర్గాలు



నవ తరంగాలు ,యాదాద్రి భువనగిరి:

కొత్త జోన్లు ఇలా
జోన్-5యాదాద్రి: నల్లగొండ,సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జనగామ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో..
జోన్-5యాదాద్రి :నల్లగొండ,సూర్యాపేట, రాచకొండ పోలీస్ కమీషనరేట్

నూతన జోనల్ విధానంతో ఉద్యోగ నియామకాలకు మార్గం సుగమం అయ్యింది. జిల్లా, జోనల్, మల్టీ జోనల్‌గా పోస్టులను పునర్వ్యవస్థీకరించడంతో విద్యా, ఉద్యోగావ కాశాల్లో అసమానతలు తొలగిపోయి అన్ని ప్రాంతాలకు సమానవకాశాలు దక్కనున్నాయి. గతంలో ఆరో జోన్ కింద ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాలు ఉండగా..తాజాగా యాదాద్రి ఐదో జోన్ పరిధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు, జనగామ జిల్లాలతో కొత్త జోనల్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది.

పోలీసు డిపార్ట్‌మెంట్ విషయానికొస్తే.. నల్లగొండ,సూర్యాపేటతో పాటు రాచకొండ పోలీస్ కమీషనరేట్లు యాదాద్రి జోన్‌లో చేరిపోయా యి. స్థానికతకే పట్టం కట్టడం.. సొంత జిల్లాల్లోనే పని చేసే వెసులుబాటు కలగడంతో తెలంగాణ ఉద్యోగులకు, విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే విధంగా జోన్‌లు ఉన్నాయనే భావన ఆయా వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. అస్తవ్యస్త విధానానికి తెరదించేలా సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల కోసం తెలంగాణప్రభుత్వంకొత్తజోనల్‌విధానానికి శ్రీకారం చుట్టడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్త జోష్ కనిపిస్తోంది. జోనల్ విధానంలోని అస్తవ్యవస్థతను తొలగిస్తూ సీఎం కేసీఆర్ నూతన జోన్ విధానానికి పచ్చజెండా ఊపడంతో యువతతోపాటు ఉద్యోగవర్గాల్లో భవిష్యత్తు దిశగా ఆశలు చిగురిస్తున్నాయి. త్వరలోనే ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలను చేపట్టనుండడంతో కొత్త కొలువుల జాతరకు సైఅనేలాప్రస్తుతజోనల్ వ్యవస్థ ఉంటుందనే ఆశ ఆశావాహుల్ని ఊరిస్తోంది. గతంలో జోన్-6 పరిధిలో ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇప్పుడు కొత్త స్వరూపాన్ని మార్చుకుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాతోపాటు, కొత్తగా జనగామ జిల్లాతో కలిపి యాదాద్రి జోన్-5గా కొత్త రూపాన్ని పొందింది.

జోన్లతో కొత్త జోష్
ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నప్రక్రియ ఎట్టకేలకు పట్టాలెక్కింది. 2016లో కొత్త జిల్లాలుఏర్పాటైనప్పటినుంచిరాష్ట్రప్రభుత్వం కొత్త జోనల్ వ్యవస్థ ఏర్పాటు దిశగా ప్రత్యేకమైన కసరత్తును చేపట్టింది. తెలంగాణలో కొత్త జోనల్ వ్యవస్థకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2018ఆగస్టు30నఉత్తర్వులుజారీచేశారు. దీంతో తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయిమెంట్(ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ క్యాడర్స్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) ఆర్డర్-2018 పేరిట కొత్త జోనల్ వ్యవస్థ అమల్లోకి వచ్చింది. ఈ విధానం ప్రకారం తెలంగాణలో 7 జోన్లు, 2 మల్టీ జోన్లు ఏర్పాటయ్యాయి. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం క్యాడర్ రీ ఆర్గనైజేషన్‌ను పూర్తి చేసి ఇటీవలనే జీవోలు జారీ చేసింది. జిల్లా, జోనల్, మల్టీ జోనల్ క్యాడర్లుగాపోస్టులనుపునర్వ్యవస్థీకరించింది.

స్థానికతకు పట్టం:
విద్య, ఉద్యోగాల సాధన విషయంలో కీలక ఉమ్మడి నల్లగొండ జిల్లా పాత జోన్-6 పరిధిలో తనదై ముద్రను వేసేది. మిగతా జిల్లాలకు ధీటుగా ఇక్కడి యువత తమ ప్రావీణ్యా న్ని కొలువుల సాధనాపరంగా చూపించే వారు. ఇప్పుడు పాత స్వరూపం మారిపోగా...కొత్తగా ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు జనగామ జిల్లా పరిధిలోని వారితో ఇక మీదట పోటీ పడాల్సి ఉంటుంది. ఇప్పటివరకు నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు వరుసగా నాలుగేండ్లు ఎక్కడ చదివితే అక్కడ ఆ జిల్లానే స్థానికతంగా పరిగణించే వారు.

ఇక నుంచి కొత్త విధానంలో భాగంగా ఏడో తరగతి వరకు వరుసగా నాలుగేండ్లు ఎక్కడ చదివితే అక్కడే స్థానికులు అవుతారు. మరోవైపు గతానికి భిన్నంగా స్థానికులకు 95 శాతం ఉద్యోగవకాశాలు కల్పిస్తూ నూతన జోనల్ వ్యవస్థ అనుకూలంగా మారనుంది. ఇప్పటివరకు అమల్లో ఉన్న విధానం ప్రకారం..70 శాతం పోస్టులను స్థానికులకు కేటాయించగా..30 శాతం పోస్టులు ఓపెన్ కేటగిరీ పరిధిలో ఉండేవి. దీనివల్ల స్థానిక అభ్యర్థులు నష్టపోతున్నారనే భావనతో 95 శాతం పోస్టులను స్థానికులే పొందేలా ఈ విధానం ఉపయుక్తంగా మారనుందని నిపుణులు చెబుతున్నారు.

ఉద్యోగులందరికీ సమానవకాశాలు..
కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ఆర్డర్ టు సర్వ్ విధానంలో ఉద్యోగుల కేటాయింపులు జరిగాయి. జోనల్ విధానం ఖరారు గాక బదిలీలు, పదోన్నతులు వంటి వాటిలో న్యాయంజరుగడంలేదనేఅసంతృప్తివారిలో ఉంది. ఇకమీదట జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్ల వారీగా ఉద్యోగుల క్యాడర్ ఖరారు కావడంతో దీని ఆధారంగా ఉద్యోగుల శాశ్వత కేటాయింపుల ప్రక్రియ జరుగుతుంది.కొత్తగానియమితులైనవారికి సైతం జోనల్ కేటాయింపులు ప్రయోజనం కల్గించనున్నాయి. ఉద్యోగులందరికీ సమానవకాశాలు కలిగి బదిలీలు, పదోన్నతుల విషయంలోనూ మేలు జరగనుంది. ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సొంత జిల్లాలకు వెళ్లే అవకాశాన్నికొత్తజోనల్‌వ్యవస్థకల్పిస్తున్నది.

SSC CGL 2020 అడ్మిట్ కార్డులు విడుదల

న్యూఢిల్లీ: స్టాఫ్ సెలక్షన్ కమిటీ (SSC) కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ (CGL) టయర్ 1 పరీక్ష కోసం అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. ఈ నెల 13 నుంచి 24వ తేదీ వరకు SSC CGL 2020 టయర్ 1 పరీక్షలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో స్టాఫ్ సెలక్షన్ కమిటీ అడ్మిట్ కార్డులు రిలీజ్ చేసింది. అభ్యర్థులు తమతమ రీజియన్‌లకు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్ల ద్వారా అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ తెలిపింది.
SSC CGL 2020 టయర్ 1 పరీక్షల నిర్వహణ కోసం గత డిసెంబర్ 29న స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. షెడ్యూల్ జరుగాల్సి ఉంది. కారణంగా ఆ పరీక్షలను ఆగస్టుకు వాయిదా వేశారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో గ్రూప్ బి, గ్రూప్ సి క్యాటగిరీ పోస్టుల భర్తీ కోసం SSC ఏటా ఈ పరీక్షలు నిర్వహిస్తుంది.

డీటీయూలో బీఏ ఎకనామిక్స్ ప్రవేశాల ప్రకటన విడుదల

ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీ (డీటీయూ)లోని యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ & ఎంట్రపెన్యూర్‌షిప్ బీఏ ఎకనామిక్స్ కోర్సులో ప్రవేశాల కోసం ప్రకటన విడుదల చేసింది.
కోర్సు :బీఏ (ఆనర్స్) ఎకనామిక్స్ (2021-22)
సీట్ల సంఖ్య :180
అర్హతలు :కనీసం 50 శాతం మార్కులతో మ్యాథ్స్ ఒక సబ్జెక్టుగా ఇంటర్ ఉత్తీర్ణత.
ఎంపిక :మెరిట్ ఆధారంగా
వెబ్‌సైట్ : www.dtu.ac.in

కోల్ ఇండియాలో
588 పోస్టులు

హైదరాబాద్ : కోల్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
మొత్తం ఖాళీలు :588
పోస్టులు :మేనేజ్‌మెంట్ ట్రెయినీలు
విభాగాల వారీగా ఖాళీలు :మైనింగ్-253, ఎలక్ట్రి-కల్-117, మెకానికల్-134, సివిల్-57, ఇండస్ట్రి--యల్ ఇంజినీరింగ్-15, జియాలజీ-12
అర్హతలు :కనీసం 60 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, ఎమ్మెస్సీ/ఎంటెక్ ఉత్తీర్ణత. ఫైనల్ ఇయర్ చదువుతున్నవారు కూడా దరఖాస్తు చే-సుకోవచ్చు.
దరఖాస్తు :ఆన్‌లైన్‌లో
చివరితేదీ :సెప్టెంబర్ 9
వెబ్‌సైట్ : https://www.coalindia.in

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)
పరిస్థితులు మరింత అనుకూలిస్తాయి. సన్నిహితులతో ఆనందంగా గడుపుతారు. శ్రేయోభిలాషుల నుంచి అందిన సమాచారం ఉత్సాహాన్నిస్తుంది. ఆర్థిక వ్యవహారాలలో చిక్కులు తొలగుతాయి. నిరుద్యోగులు కాస్త ఊరట చెందే ప్రకటన రావచ్చు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు ఆశించినంతగా వృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో సమస్యల నుంచి ఒడ్డున పడతారు.
పారిశ్రామికవర్గాల వారు వ్యవహారాలలో క్రియాశీలకపాత్ర పోషిస్తారు. వారం ప్రారంభంలో ధనవ్యయం.

మిథునం

(మృగశిర 3,4, ఆరుద్ర, పునర్వసు 1,2,3 పా.)
ఆర్థిక వ్యవహారాలలో ఒడిదుడుకులు ఎదురవుతాయి. అయితే అవసరాలకు ఏదోవిధంగా కొంత సొమ్ము అందే సూచనలు. శ్రమకు ఫలితం కనిపించదు. స్థిరాస్తి వివాదాలు కొంత చికాకు పరుస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు నెమ్మదిస్తాయి. ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి. వాహనాలు, భూముల కొనుగోలులో అవాంతరాలు. కొన్ని పరిస్థితులకు ఎదురీదవలసి వచ్చినా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారు. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)
ఆదాయ, వ్యయాల మధ్య వ్యత్యాసం తొలగుతుంది. ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తి చేస్తారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగి కొన్ని వ్యవహారాలలో విజయం సాధిస్తారు. భూవివాదాలు పరిష్కరిం చుకుంటారు. ఆస్తుల విషయంలో కొన్ని ఒప్పందాలు చేసు కుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొం టారు. కొత్త వ్యక్తుల పరిచయం ఉత్సాహాన్నిస్తుంది. వ్యాపారాలు లాభసా టిగా సాగుతాయి.

తుల



(చిత్త 3,4, స్వాతి, విశాఖ1,2,3 పా.)
నూతన కార్యక్రమాలు చేపడతారు. ఎంతటి వారినైనా ఆకట్టుకుని ముందడుగు వేస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. ప్రత్యర్థులు కూడా మీ దారికి వస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు ముమ్మరం చేస్తారు. ఆర్థిక వ్యవహారాలలో మరింత పురోగతి కనిపిస్తుంది. వ్యాపారాల విస్తరణలో అవరోధాలు తొలగుతాయి. ఉద్యోగాలలో కోరుకున్న అవకాశాలు పొందుతారు. కళారంగం

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)
ఆర్థిక పరిస్థితి మొదట్లో ఇబ్బందికరంగా ఉన్నా క్రమేపీ అధిగమిస్తారు. సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు. అనుకున్న పనుల్లో విజయం సాధిస్తారు. శుభకార్యాల నిర్వహణపై చర్చలు సఫలమవుతాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ప్రముఖుల నుంచి అందిన సందేశం ఉత్సాహాన్నిస్తుంది. వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలగి లాభాలు

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)
ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రావలసిన బాకీలు అందుతాయి. దీర్ఘకాలిక సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. నూతన వ్యక్తుల పరిచయం. చిన్ననాటి మిత్రులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. వాహనయోగం. ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. కొన్ని ముఖ్య సమావేశాలలో పాల్గొంటారు. ధార్మిక

వృషభం



(కృత్తిక 2,3,4 పా, రోహిణి, మృగశిర 1,2 పా.)
పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ ముందుకు సాగడం ఉత్తమం. అనుకున్న పనుల్లో కొంత జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాహాది యత్నాలు కొంత ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి కనిపిస్తుంది. కొన్ని సమస్యల నుంచి బయటపడతారు. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభవార్తలు అందుతాయి. వ్యాపారాలు విస్తరణ యత్నాలు కలసివస్తాయి. ఉద్యోగాలలో ఒత్తిడులు క్రమేపీ తగ్గుతాయి. రాజకీయవర్గాలకు మరింత ఉత్సాహవంతంగా సాగిపోతుంది. వారం మధ్యలో అనారోగ్యం. మిత్రులతో విభేదాలు. పసుపు, ఆకుపచ్చ రంగులు. దక్షిణదిశ ప్రయాణాలు అనుకూలం.

కర్కాటకం

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)
ఎంతటి కార్యక్రమం చేపట్టినా ఎవరి తోడు లేకుండా పూర్తి చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు మరింత అనుకూలిస్తాయి. ఖర్చులు అదుపులోకి వస్తాయి. దూరపు బంధువులు సుదీర్ఘకాలం తరువాత కలుస్తారు. విద్యార్థులు సత్తా చాటుకుని అవకాశాలు సాదిస్తారు. కుటుంబసమస్యలు నేర్పుతో పరిష్కరించుకుంటారు. స్థిరాస్తులు కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహ నిర్మా ణయత్నాలు కార్యరూపం దాలుస్తాయి. వ్యాపారాలు అభి వృద్ధిపథంలో సాగిపోతాయి. ఉద్యోగాలలో ఉన్నతస్థితికి మార్గం ఏర్ప డుతుంది. రాజకీయవ ర్గాలకు కొత్త ఆశలు చిగురిస్తాయి. వారం చివరిలో వ్యయప్ర యాసలు. అనారోగ్యం. తెలుపు, ఆకుపచ్చ రంగులు. ఉత్తరదిశ

కన్య

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త1,2 పా.)
కొత్త పనులు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆత్మీయులతో విభేదాలు పరిష్కరించుకుంటారు. ఇతరులకు సైతం చేయూతనిచ్చి వారి ఆదరణ పొందుతారు. ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు కొలిక్కి వస్తాయి. ఆశ్చర్యకరమైన సంఘటనలు ఎదురవుతాయి. వాహనాలు, ఇళ్లు కొనుగోలు చేస్తారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వివాహయత్నాలు సానుకూలమవుతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగాలలో కొత్త హోదాలు దక్కించుకుంటారు. పారిశ్రామికవర్గాల కృషి ఫలిస్తుంది. వారం చివరిలో వ్యయప్రయాసలు. ఆరోగ్యసమస్యలు. ఆకుపచ్చ, గులాబీ రంగులు. పశ్చిమదిశ ప్రయాణాలు

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)
పరిచయాలు పెరుగుతాయి. ఆర్థిక వ్యవహారాలలో గందరగోళం తొలగుతుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి. భూవివాదాలు పరిష్కరించుకుంటారు. అనుకున్న సమయానికి నిర్ణయాలు తీసుకుని అందర్నీ ఆశ్చర్యపరుస్తారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగాలలో కీలక మార్పులు సంభవం. రాజకీయవర్గాలకు అపవాదులు తొలగి ఊరట లభిస్తుంది. వారం ప్రారంభంలో ధనవ్యయం. కుటుంబంలో సమస్యలు. ఎరుపు, పసుపు రంగులు. తూర్పుదిశ ప్రయాణాలు అనుకూలం. కనకధారా స్తోత్రాలు పఠించండి.

మకరం

మకరం: (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)
ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సన్నిహితులతో సత్సంబంధాలు నెలకొంటాయి. ఆలోచనలు కార్యరూపంలో పెడతారు. సోదరులు, మిత్రుల నుంచి ఒత్తిడులు తొలగి ఊరట చెందుతారు. ఏ వ్యవహారం చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. సంఘసేవలో పాల్గొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వ్యతిరేకులను కూడా అనుకూలురుగా మార్చుకుంటారు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. వ్యాపారాలలో లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగాలలో ఊహించని మార్పులు ఉండవచ్చు. కళారంగం వారి ఆశలు ఫలిస్తాయి. నేరేడు, ఆకుపచ్చ రంగులు. వారం మధ్యలో ధనవ్యయం. మానసిక ఆందోళన. ఉత్తరదిశ

మీనం

(పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి)
కొత్త పనులు అనుకున్న సమయానికి పూర్తి చేస్తారు. ఆత్మీయుల ఆదరణ, అభిమానం పొందుతారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. ఇంతకాలం ఎదుర్కొన్న కొన్ని సమస్యలు తేలిగ్గా పరిష్కరించుకుంటారు. ఆలయాలు సందర్శిస్తారు. ఆరోగ్యం గతం కంటే మెరుగుపడుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు అందుతాయి. ఉద్యోగాలలో నూతనోత్సాహం. రాజకీయవర్గాలకు పదవులు ఊరిస్తాయి. వారం ప్రారంభంలో మిత్రులతో కలహాలు. కుటుంబంలో ఒత్తిడులు. గులాబీ, ఎరుపు రంగులు. పశ్చిమదిశ ప్రయాణాలు అనుకూలం.

పెరిగిన జొమాటో నష్టం..!

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఫుడ్ సప్లయి అగ్రిగేటర్ జొమాటో సంస్థ నికర నష్టం పెరిగింది. గతేడాది రూ.99.8 కోట్ల నష్టం వాటిల్లితే.. ఈ ఏడాది అది రూ.356 కోట్లకు పెరిగింది. జోమాటో సేవలకు కరోనా ఆంక్షలు ప్రతిబంధకంగా మారాయి. గత నెలలో ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్‌లో లిస్టెడ్ కంపెనీగా జొమాటో చేరిన తర్వాత నష్టాల బారిన పడటం ఇదే తొలిసారి. కరోనా ఆంక్షలున్నా బిజినెస్‌లో గ్రోత్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా జొమాటో రూ.844 కోట్లు సంపాదించింది. గతేడాది కేవలం రూ.266 కోట్లతో సరిపెట్టుకుంది.దీనిప్రకారం2020-21తో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జొమాటో రెవెన్యూ మూడు రెట్లు పెరిగింది. కరోనా రెండో వేవ్‌లో ఆంక్షలు ఉన్నా ఫుడ్ డెలివరీ బిజినెస్‌లో గ్రోత్ నమోదైంది. ఇలా రూ.1.08 లక్షల కోట్ల ఎం క్యాప్ ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చులు రూ.1,259 కోట్లు ఖర్చయితే, గతేడాది రూ.383 కోట్లు మాత్రమే ఖర్చయ్యాయి. స్థూలంగాఫుడ్‌డెలివరీబిజినెస్‌ఏడాదికేడాది నాలుగు రెట్లు పెరిగి రూ.4,540 కోట్లకు చేరుకున్నది. గతేడాదితో పోలిస్తే ఇది 37 శాతంఅధికం.జూలై23నస్టాక్‌మార్కెట్‌లో లిస్టెడ్ కంపెనీగా రూ.1.08 లక్షల కోట్లకు మార్కెట్ క్యాపిటలైజేషన్ పెంచుకున్నది.

పర్మినెంట్‌గా వర్క్ ఫ్రం హోం అంటే అంతే !

యాజమాన్యంనిర్ణయంతీసుకున్నది. కోవిడ్-19నియంత్రణకోసంగ్లోబల్ టెక్ సంస్థలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ఆప్షన్ ఇచ్చాయి. ఇప్పుడు కరోనా ప్రభావం తగ్గుముఖం పట్టిన తర్వాత కూడా శాశ్వతంగా వర్క్ ఫ్రం హోం ఆప్షన్ ఎంచుకున్న ఉద్యోగుల వేతనాల్లో కోత విధిస్తున్నది గూగుల్. సుదూర ప్రాంతం నుంచి వచ్చే వారి వేతనాల్లోనూ కోత విధించడం గమనార్హం.

టెక్ దిగ్గజాలూ వేతనాల తగ్గింపు

సిలికాన్‌వ్యాలీలోనిటెక్‌దిగ్గజసంస్థలు ఫేస్‌బుక్, ట్విట్టర్ కూడా ఇంటి వద్ద నుంచి పని చేసే ఉద్యోగుల వేతనాల్లో కోత విధించాయి. రెడ్డిట్, జిల్లో వంటి సంస్థలు కూడా అదే బాట పట్టాయి. వర్క్ ఫ్రం హోంకు పరిమితమైతే 25 % కోత

సియాటెల్, బోస్టన్, శాన్‌ఫ్రాన్సిస్కో ప్రాంతాల్లోని ఉద్యోగుల వేతనాల్లో 5-10 శాతం కోత విధించారు. శాన్‌ఫ్రాన్సిస్కో కార్యాలయానికి దూరమై వర్క్ ఫ్రం హోం సేవలందిస్తున్న వారికి 25 శాతం వేతనాలు తగ్గుతున్నాయని గూగుల్ ఉద్యోగులు సంకేతాలిచ్చారు.

ప్రాంతాల వారీ తేడాలు ఇలాదీనిపై గూగుల్ అధికార ప్రతినిధి స్పందిస్తూ లొకేషన్‌ను బట్టి పరిహారం ప్యాకేజీలు ఉంటాయి. ఇది సిటీ నుంచి సిటీకి, రాష్ట్రం స్థానికి వేర్వేరుగా ఉంటాయని చెప్పారు. గూగుల్ ఉద్యోగి స్పందిస్తూ పూర్తిస్థాయిలో వర్క్ ఫ్రం హోం సేవలందిస్తున్న ఉద్యోగుల వేతనాలు 10 శాతం తగ్గించారన్నారు.

ఏటీఎంలో నగదు లేకపోతే

రూ. 10,000 జరిమానా

ముంబై, : ఏటీఎంల్లో నగదు కొరతపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తీవ్రంగా స్పందించింది. ఏటీఎంలో నగదు లేకపోతే ఆ బ్యాంక్‌పై రూ.10,000 చొప్పున జరిమానా వేస్తామని ప్రకటించింది. ఖాళీ ఏటీఎంలు.. బ్యాంక్ ఖాతాదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్న దృష్ట్యా ఆర్బీఐ ఈ మేరకునిర్ణయంతీసుకున్నది.ఈక్రమంలోనే అక్టోబర్ 1నుంచిఏటీఎంల్లోఎప్పటికప్పుడు నగదును నింపాల్సిందేనని, లేనిపక్షంలో జరిమానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తాజాగా విడుదల చేసిన ఓ సర్క్యులర్‌లో రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. 'నెలలో 10 గంటలకుపైగా ఏ ఏటీఎంలో నగదు లేకపోయినా రూ.10,000 జరిమానా విధిస్తాం. ఇలా ఎన్ని ఏటీఎంలు ఖాళీగా ఉంటే రూ.10,000 చొప్పున అన్ని జరిమా నాలు తప్పవు' అని అందులో పేర్కొన్నది. ఏటీఎంల ద్వారా ప్రజలకు నగదు అందాలి. అందుకు సరిపడా నగదును వాటిలో ఉంచాలి. ఈ ప్రక్రియ సజావుగా సాగడానికే ఖాళీ ఏటీఎంలపై ఈ జరిమానాలను తెస్తున్నట్లు ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. ఈ మేరకు 'నగదు నిల్వలు లేని ఏటీఎంలపై జరిమానా పథకం'ను ప్రవేశపెట్టినట్లు తెలియజేసింది. ఈ ఏడాది అక్టోబర్‌నుంచి ఈస్కీంఅమల్లోకివస్తుందని చెప్పింది. బ్యాంకులు, వైట్ లేబుల్ ఏటీఎం ఆపరేటర్లు తమ వ్యవస్థల్ని బలోపేతం చేసుకోవాలని, ఎప్పటికప్పుడు ఏటీఎంలలో నగదు నిల్వలను పర్యవేక్షించుకోవాలని సూ చించింది. కాగా, వైట్ లేబుల్ ఏటీఎంల విషయంలో బ్యాంకులకు పెనాల్టీ ఉం డనున్నది.అయితేబ్యాంకులుసదరుఏటీఎం ఆపరేటర్ నుంచి ఈ సొమ్మును వసూలు చేసుకునే అవకాశాలున్నాయి. ఈ ఏడాది జూన్ ఆఖరు నాటికి దేశవ్యాప్తంగా మొత్తం 2,13,766 ఏటీఎంలున్నాయి.

ఎడెల్వైజ్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ

నెలకు రూ.300 ప్రీమియం.. రూ.25 లక్షల రిటర్న్స్..

న్యూఢిల్లీ: ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఏం చేయాలి.. కుటుంబ భవితవ్యంపై యజమానికి ఎనలేని బెంగ.. విపత్కర పరిస్థితుల్లో కుటుంబ భవిష్యత్ అవసరాల కోసం పలు జీవిత బీమా సంస్థలు రకరకాల పాలసీలుఅందుబాటులోకితీసుకొస్తున్నాయి. టోటల్ ప్రొటెక్షన్ ప్లాన్ కల్పిస్తూ ఎడెల్వైజ్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ సమగ్ర రక్షణ ప్రణాళికతో కూడిన పాలసీని అందుబాటులోకి తెచ్చింది. కరోనా నేపథ్యంలో తన కుటుంబ భవిష్యత్ అవసరాలకు వన్ స్టాప్ సొల్యూషన్‌గా టోటల్ ప్రొటక్షన్ ప్లాన్ ఉంటుంది.

నెలవారీ ప్రీమియం రూ.300.. ఏడాదికి మాత్రం రూ.3000

కనీస వార్షిక ప్రీమియం రూ.3000గా నిర్ణయించారు. సెమీ వార్షిక ప్లాన్‌కు కనీస ప్రీమియం రూ.2000, కనీస త్రైమాసిక ప్రీమియం రూ.1250 నుంచి మొదలవుతుంది. నెలవారీ ప్రీమియం అయితేరూ.300తోప్రారంభంఅవుతుంది. ఈ పాలసీ తీసుకునే వారి కనీస వయస్సు 18 ఏండ్లు దాటి ఉండాలి. ఇందులో సదరు వ్యక్తి పాలసీ సర్టిఫికెట్ అందుకున్న తేదీ నుంచి 15 రోజుల పాటు ఫ్రీ లుక్ పీరియడ్ కల్పించారు.

అదనపు ప్లాన్లు ఎంచుకోవచ్చు ఇలా

కస్టమర్లు అదనపు ప్లాన్లను ఎంచుకునే వెసులుబాటు కూడా ఎడెల్వైజ్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ కల్పిస్తోంది. అందులో ఒకటి చైల్డ్ ఫ్యూచర్ ప్రొటెక్ట్ బెనిఫిట్.. రెండవది జీవిత భాగస్వామి బెనిఫిట్. చైల్డ్

ఫ్యూచర్ ప్రొటెక్షన్ ప్లాన్ కింద కనీస మొత్తం హామీ మొత్తంలో 10 శాతం అదనంగా లభిస్తుంది.అయితే,పాలసీప్రారంభమయ్యే నాటికి పిల్లల వయస్సు 25 ఏండ్ల లోపే ఉండాలి.

ఇలా జీవిత భాగస్వామికి బెనిఫిట్లు

ఒకవేళ పాలసీదారు మరణిస్తే ఆ వ్యక్తి జీవిత భాగస్వామికి బెనిఫిట్లు లభిస్తాయి. పాలసీ కల్పిస్తున్న కనీస మొత్తం హామీ లేదా రూ.50 లక్షల వరకు బెనిఫిట్లు ఉంటాయి. అయితే, భార్యాభర్తల మధ్య 10 ఏండ్ల కన్నా తక్కువ గ్యాప్ ఉండాలి. లైఫ్ కవర్, రిటర్న్ ఆఫ్ ప్రీమియం, లైవ్ లాంగ్ ఆప్షన్ల ప్రకారం పాలసీదారుకురూ.10లక్షలనుంచిరూ.25 లక్షల వరకు బెనిఫిట్లు వస్తాయి.

టోటల్ ప్రొటెక్ట్ ప్లస్ కింద వివిధ ప్లాన్లు ఇవే.. 100 ఏండ్ల వరకు లైఫ్ కవర్ ఆప్షన్ ఎంచుకోవచ్చు.

రిటర్న్ ఆఫ్ ప్రీమియం ఆప్షన్ ఎంచుకుంటే పాలసీ మెచ్యూర్ అయ్యాక ఎవరైనా రిటర్న్స్ తీసుకోవచ్చు.

పాలసీదారులు 60-65 ఏండ్ల వరకు లైవ్ లాంగ్ ఆప్షన్ ఎంచుకోవచ్చు. వయస్సును బట్టి ప్రీమియం ఆప్షన్ నిర్ణయించుకునే ప్రాధాన్యం పాలసీదారులదే.

అంతటా బంద్.. వారికే బంధు!

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభిస్తుండడంతోపాటు పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నారు. వివిధ వర్గాలకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేస్తున్నారు. వృద్ధాప్య, వికలాంగుల పింఛన్ల కోసం 65 ఏళ్ల పైబడినవారు, వికలాంగులు రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ గతంలోనే దరఖాస్తు చేసుకున్నారు.

ఈ దరఖాస్తులు 5లక్షలకు పైగా అందగా, వీటిలో హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందినవి 2వేల వరకు ఉన్నాయి. అయితే 118 నియోజకవర్గాల దరఖాస్తులను పక్కనబెట్టి..హుజూరాబాద్‌నియోజకవర్గంలో దరఖాస్తు చేసినవారందరికీ పింఛన్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆదివారం రాత్రి నియోజకవర్గంలోని ఐదు తహసీల్దార్ కార్యాలయాలకు సమాచారం అందింది. ఇందులో హుజూరాబాద్ మండలంలోని 669 మందికి పింఛన్ల మంజూరుకు సంబంధించి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు దరఖాస్తుదారులకు సమాచారం అందించారు. అంతేకాదు.. ఐదు మండలాల్లో కొత్తగా ఎవరున్నా వెంటనే దరఖాస్తు చేసుకోండంటూ అధికారులే ప్రచారం చేస్తున్నారు. ఇక వృద్ధాప్య పింఛను అర్హత వయసును 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గించినా..కొత్త దరఖాస్తుల స్వీకరణ ఇంకా ప్రారంభమే కాలేదు. కానీ, హుజూరాబాద్ నియోజకవర్గంలో మాత్రం అన్ని గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఉపఎన్నికకు ముందే వీటిని మంజూరు చేస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇస్తున్నారు.

రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ..

రాష్ట్రంలో నాలుగేళ్లుగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంలేదు. అయితే దరఖాస్తు చేసిన వారందరికీ కార్డులు జారీ చేయాలని రాష్ట్ర మంత్రిమండలి ఈ ఏడాది జూన్‌లో నిర్ణయం తీసుకుంది. అప్పటివరకు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరించినవారి సంఖ్య 4,15,901గా ఉంది. వీరిలో 3,09,082 మందిని అర్హులుగా గుర్తించింది. జూలై 26న రేషన్‌కార్డుల జారీ కార్యక్రమాన్ని ప్రారంభించి జూలై 31న ముగించింది. అయితే కొత్త కార్డుల కోసం మీసేవ కేంద్రాలు దరఖాస్తులు స్వీకరించకుండా జూన్ 9 నుంచే నిషేధం విధించింది. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. నియోజకవర్గం పరిధిలోని మీసేవ కేంద్రాల్లో మాత్రం ఇప్పుడు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇందుకోసం ఇక్కడి మీసేవ కేంద్రాలకు మాత్రమే ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డీ) శాఖ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అందించింది

మాకు న్యాయం చేయాలి?

నవ తరంగాలు ,ఖమ్మం క్రైం/కొణిజర్ల,

పోడు భూముల సాగు కేసులో జైలుకు వెళ్లిన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం ఎల్లన్ననగర్‌కు చెందిన పోడు రైతులు బుధవారం బెయిల్‌పై విడుదలయ్యారు. బయటకు వచ్చిన అనంతరం వారు జైలు ఆవరణలో ఆందోళన చేశారు. జైల్లో తమను పోలీసులు అనేక ఇబ్బందులకు గురిచేశారని వాపోయారు. సరిగా ఆహారం అందించలేదని, జైలు సిబ్బంది నోటికి వచ్చినట్టు బూతులు తిట్టారని, ముగ్గురు మహిళలపై దాడి చేశారని విలపించారు. బెయిల్ రాకుండా చేస్తామని, వరంగల్ జైలుకు పంపి తమ సంగతి చూస్తామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తిండి కూడా పెట్టకుండా 20 బస్తాల్లోని బియ్యంలో రాళ్లు తీయించారన్నారు. ''కాలకృత్యాలకు వెళ్లనివ్వకుండా గదికి తాళం వేసి ఇబ్బందులకు గురి చేశారు. వదిలిపెట్టాలని బతిమిలాడినా వినలేదు. కాళ్లు పట్టుకుంటామంటే అప్పుడు తాళం తీసి అన్నం పెట్టారు''అని బాధితులు పేర్కొన్నారు. ఎల్లన్ననగర్‌కు చెందిన పోడురైతులు, అటవీశాఖ అధికారుల మధ్య ఈనెల 3న వాగ్వాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ వివాదం నేపథ్యంలో అటవీశాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు 21 మంది పోడు రైతులను అరెస్టు చేసి గత శుక్రవారం కోర్టులో హాజరుపరచగా..రిమాండ్‌నిమిత్తం వారిని ఖమ్మం జిల్లా జైలుకు తరలించారు. మంగళవారం రాత్రి వారికి బెయిల్ మంజూరవగా బుధవారం ఉదయం విడుదలయ్యారు.

చిన్నారిని ముద్దాడి, తల్లికి చెమట తుడిచి..

జిల్లా జైలు నుంచి తమ వారు విడుదలవుతుండడంతో పోడు సాగుదారుల బంధువులు బుధవారం ఉదయమే జైలు వద్దకు చేరుకున్నారు. వారు విడుదలైన వెంటనే కన్నీటి పర్యంతమయ్యారు. మూడునెలల పాపతో తల్లి మౌనిక బయటకు రాగా.. బంధువులతో పాటు వచ్చిన ఆమె మూడేళ్ల కుమారుడు.. తల్లిని చూసి పరుగుతీశాడు. చెల్లిని ముద్దాడి తల్లికి చెమట తుడుస్తూ కనిపించిన దృశ్యం అందరినీ కలిచివేసింది. జైలులో అందరినీ ఒకేలా చూస్తాం. జైలుకు వచ్చిన 21 మందిని మేం ఎలాంటి ఇబ్బందులు పెట్టలేదు. వచ్చిన మూడో రోజే వారందరికీ కరోనా వాక్సిన్ వేయించాం. పెట్టి జైలుకు పెట్టిన అంశాన్ని సుమోటాగా తీసుకుంటామని, కేసులు పెట్టిన వారిని ఢిల్లీకి పిలిపిస్తామని జాతీయ బీసీ కమిషన్ వైస్‌చైర్మన్ లోకేష్‌కుమార్, జాతీయ కమిటీ సభ్యుడు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని కొణిజర్ల మండలం ఎల్లన్ననగర్ గ్రామాన్ని వారు సందర్శించారు. పోడు వివాదంలో జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదలై ఇళ్లకు చేరుకున్న పోడు సాగుదారులను పరామర్శించారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ ఆచారి మాట్లాడుతూ బాధితులకు కమిషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

దళితబంధు చైర్మన్‌గా.. మోత్కుపల్లి..!

(మొదటిపేజీ తరువాయి)

చైర్మన్‌గా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులును నామినేట్ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. మోత్కుపల్లి నర్సింహులు ఇప్పటికే బీజేపీకి రాజీనామా చేసినా అధికారికంగా టీఆర్ఎస్‌లో చేరలేదు. ఇది వ్యూహాత్మకంగానే వాయిదా పడిందని, కొద్దిరోజులుగా కేసీఆర్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్న మోత్కుపల్లి టీఆర్ఎస్ ఆహ్వానం విషయాన్ని ఇప్పటికే ధ్రువీకరించారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మరోవైపు 'దళిత బంధు' ప్రకటన తర్వాత విపక్షాల నుంచి వస్తున్న విమర్శలు, సవాళ్లకు మంత్రివర్గ విస్తరణ ద్వారా చెక్ పెట్టాలని సీఎం కేసీఆర్ భావిస్తున్నారని.. హుజూరాబాద్ ఉప ఎన్నిక షెడ్యూల్ రాకముందే కేబినెట్‌లో మార్పులు జరగవచ్చని వెల్లడిస్తున్నాయి.

కేసీఆర్ కుటుంబమే బాగుపడింది

హైదరాబాద్ /కవాడిగూడ:

నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎవరైనా సంపాదించుకున్నారూ అంటే.. అది కేవలం కేసీఆర్, ఆయన కుటుంబం మాత్రమేనని ఆరోపించారు. కాళేశ్వరం రీడిజైనింగ్, మిషన్ భగీరథ పేరుతో వేల కోట్ల కమీషన్లు తిని, ఫాం హౌస్‌లో దాచిపెట్టుకున్నారని ఆరోపించారు. ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వడం కాదు కదా ఉన్న ఉద్యోగాలకు భరోసా ఇవ్వని అసమర్థ నాయకుడు కేసీఆర్ అని తీవ్రంగా మండిపడ్డారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంతో సంపాదించారని చెప్పడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,651 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. వారిని వెంటనే ఉద్యోగాల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రేచీకటితో వెంకటేశ్, నత్తితో వరుణ్..

రెండేళ్ల క్రితం సంక్రాంతి అల్లుళ్లుగా వెంకటేశ్, వరుణ్ తేజ్ 'ఎఫ్ 2' (ఫన్ అండ్ ఫ్రస్ట్రేషన్) చిత్రంతో థియేటర్స్‌లో చేసిన హంగామాకు ఆడియన్స్ ఫిదా అయ్యారు. తాజాగా వెంకీ, వరుణ్ మళ్లీ 'ఎఫ్ 3' (ఫన్, ఫ్రస్ట్రేషన్ అండ్ వెర్ ఫన్)తో నవ్వులు పూయించేందుకు రెడీ అవుతున్నారు. 'ఎఫ్ 2'ని తెరకెక్కించినఅనిల్ రావిపూడియే 'ఎఫ్ 3'కి దర్శకుడు. 'దిల్' రాజు నిర్మిస్తున్నారు. 'ఎఫ్ 2'లో లాగే వెంకీ సరసన తమన్నా, వరుణ్‌కు జోడీగా మెహరీన్ నటిస్తుంది. కాగా ఈ చిత్రంలో రేచీకటి ఉన్న వ్యక్తి పాత్రలో వెంకటేశ్, నత్తి ఉన్నవ్యక్తి పాత్రలో వరుణ్ నటిస్తున్నాడని తెలిసింది.

'ఎఫ్ 2'లో 'రెచ్చిపోదాం బ్రదర్' అంటూ ఇద్దరూ సందడి చేశారు. ఇప్పుడు 'ఎఫ్ 3'లో ఈ కో–బ్రదర్స్ మరింత రెచ్చిపోయి నటిస్తున్నారని సమాచారం. వరుణ్ అయితే నత్తి నత్తిగా మాట్లాడుతూ ఓ రేంజ్‌లో నటిస్తున్నాడట.

ఆ సమస్య వల్లే బరువు పెరిగాను!

''కోవిడ్ తర్వాత థియేటర్స్ రీ ఓపెన్ చేసిన ఈ సమయంలో నేను హీరోయిన్‌గా నటించిన రెండు సినిమాలు ఒక వారం గ్యాప్‌లో విడుదలవుతున్నాయని చాలా ఆందోళనకు గురయ్యాను. 'తిమ్మరుసు' చిత్రాన్ని హిట్ అన్నారు. 'ఎస్ఆర్ కళ్యాణమండపం'కి మొదట్లో కాస్త మిక్స్‌డ్ టాక్ వచ్చింది కానీ ఆ తర్వాత సూపర్ కలెక్షన్స్ వస్తున్నాయి. నా రెండు సినిమాలకు మంచి స్పందన రావడంతో హ్యాపీగా ఉన్నాను '' అని హీరోయిన్ ప్రియాంకా జవాల్కర్ అన్నారు. ఇంకా ప్రియాంక చెప్పిన విశేషాలు ఈ విధంగా...

''తిమ్మరుసు' విడుదలైన తర్వాత శరీరాకృతి గురించి సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదా? అని నా గురించి కొందరి కామెంట్స్ వినిపించాయి. సడన్‌గా నాలో ఎందుకు మార్పులు వచ్చాయో నాక్కూడా అర్థం కాలేదు. బ్లడ్ టెస్ట్ చేయిస్తే థైరాయిడ్, ఇన్సులిన్ రెసిస్టెన్సీ అన్నారు. డాక్టర్స్ సలహాలతో ఫుడ్, వ్యాయామం ఇలా అన్ని అంశాల్లో కేర్ తీసుకుంటూ బరువు తగ్గాను. నా గురించి నేను కేర్ తీసుకోకపోవడం వల్లే బరువు పెరిగాను అనేది నిజం కాదు. మనం నిజంగా కనిపిస్తున్న దాని కంటే స్క్రీన్‌పై 30శాతం ఎక్కువగా కనిపిస్తాం. ఇది చాలామందికి తెలియదు. స్క్రీన్ మీద స్లిమ్‌గా కనిపించాలంటే నిజంగా చాలా చాలా స్లిమ్‌గా ఉండాలి.

ప్రొటీన్ ఇంత తినాలి? ఫ్యాట్ ఇంత తినాలి? షుగర్ ఇంత అని డైట్ ప్లాన్ ఉంటుంది. సరైన పద్ధతులతోనే తగ్గాను. 'టాక్సీవాలా' తర్వాత దాదాపు పాతిక కథలు విన్నాను. అందరు హీరోలు, దర్శకులతో సినిమాలు చేయాలనుకుంటున్నాను. అల్లు అర్జున్ నా క్రష్. ఓటీటీ ఆఫర్స్ వస్తున్నాయి. మంచి స్క్రిప్ట్ కోసం చూస్తున్నాను. బాలీవుడ్ ప్రాజెక్ట్స్ కోసం ఆడిషన్స్ ఇస్తున్నాను. మంచి పాత్ర దక్కితే ఇతర భాషల్లోనూ నటిస్తాను.

టైగర్ నాగేశ్వరరావుగా మాస్ మహారాజ..?

టైగర్ నాగేశ్వరరావుగా మాస్ మహారాజ రవితేజ నటించబోతున్నాడనే తాజా వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. స్టువర్ట్ పురానికి చెందిన గజదొంగ టైగర్ నాగేశ్వరరావు బయోపిక్‌ను సినిమా గా తీయాలని కొన్నేళ్లుగా నిర్మాత అభిషేక్ అగర్వాల్ సన్నాహాలు చేస్తున్నారు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్‌తో ఈ సినిమా నిర్మించనున్నట్టు ఆమధ్య సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. కానీ, అధికారకంగా మాత్రం వెల్లడి కాలేదు. అయితే, ఇప్పుడు ఇదే కథ హీరో రవితేజ వద్దకు వచ్చినట్టు సమాచారం.

ప్రస్తుతం రవితేజ 'రామారావు ఆన్ డ్యూటీ', 'ఖిలాడీ' సినిమాలు చేస్తున్నాడు. ఈ క్రమంలో టైగర్ నాగేశ్వరరావు కథ

నచ్చడంతో.. ఈ మూవీకి వంశీ కృష్ణ నాయుడు దర్శకత్వం వహించనుండగా, భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా సినిమాగా అభిషేక్ అగర్వాల్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. వచ్చే ఏడాదిలో సెట్స్‌పైకి రానున్నట్టు తెలుస్తోంది.

మెగాహీరో కొత్త సినిమా

'ఉప్పెన' ఫేమ్ వైష్ణవ్ తేజ్ నటిస్తున్న తాజా చిత్రం హైదరాబాద్‌లో స్టార్ట్ అయ్యింది. 'అర్జున్ రెడ్డి' తమిళ వెర్షన్‌ను తెరకెక్కించిన గిరీశాయ ఈ త్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. బాపినీడు సమర్పణలో శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ మంగళవారం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా బీవీఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ..'ఉప్పెన'తో యువతకు దగ్గరైన వైష్ణవ్ తేజ్‌ను ఫ్యామిలీ ఆడియన్స్‌కు దగ్గర చేసే కథతో మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను రూపొందిస్తున్నాం. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా శిష్యుడు గిరీశాయ ఈ చిత్రంతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం కాబోతున్నాడు' అని అన్నారు. కేతికా శర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు.

ఆ రాత్రంతా ఏడ్చాను: గాయని సునీత

సింగర్ సునీత తన కెరీర్‌లో ఎన్నో కష్టాలు అనుభవించారు. అవమానాలను ఎదుర్కొన్నారు. తాజాగా ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గతంలో ఓ దర్శకుడు తనతో విచిత్రంగా వ్యవహరించారని, ఓ ప్రముఖ సంగీత దర్శకుడు స్టూడియోలో ఎదురైన చేదు అనుభవం గురించి తెలిపారు. ''ఓ పెద్ద మ్యూజిక్ డైరెక్టర్ స్టూడియోలో పాట పాడటానికి వెళ్లాను. అక్కడ నాకు అనుకోని సంఘటన ఎదురైంది. దానిని తలుచుకుంటూ ఆ రాత్రంతా ఏడ్చాను. అక్కడికి వెళ్లాక ఆ డైరెక్టర్ తన చేతిలో ఉన్న మైకు ఇచ్చి పాడమన్నారు. ఆ పూర్తి చేసి మైక్ అక్కడ పెట్టి తిరిగి వస్తుంటే బయట ఆ దర్శకుడి భార్య ఆసహ్యంగా మాట్లాడింది. 'మైక్ తీసుకునేటప్పుడు మా ఆయన చేతి వేళ్లను తాకుతున్నావు ఏంటీ? అసలేమనుకుంటున్నావు. నీ ఉద్దేశం ఏంటి అని ప్రశ్నించింది. ఆ మాటలకు షాక్ అయ్యాను. నా స్టైల్లో ఆమెకు సమాధానం ఇచ్చాను. ధైర్యంతో మాట్లాడినప్పటికీ ఆమె అలా అడగడం చాలా బాధనిపించింది. ఇలా నా కెరీర్‌లో తప్పులేకపోయినా నిందలు ఎదుర్కొన్నా. ఇంటికెళ్లాక ఆ సంఘటన తలచుకుంటూ రాత్రంతా ఏడ్చాను. అప్పుడు కొందరిని కొట్టాలనిపించింది'' అని సునీత భావోద్వేగానికి లోనయ్యారు.

Edited, Printed, Pubbblished and Owened Banoth VijayKumar, H-NO.3-10-77, Road Number2 Reddy Colony, Warangal Urban-506001,Telangana State, Editor :Bandi Mogili.
Printed at Rainbow Offset Printers, Hanmakonda, Chowrastha,Warangal Urban-506001. No: TELTEL02002